TGTEL/25/A2394

# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 02 | సంచిక: 363 | హైదరాబాద్ | గురువారం | 11-06-2026 | పేజీలు: 08



# ఫ్యూచర్ సిటీకి తొలి అడుగు..

నేడు ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయ ప్రారంభం
చరిత్రలో నిలిచే రోజు అంటూ సీఎం వ్యాఖ్య
ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి శ్రీకారం
ఆరు నెలల్లోనే పూర్తైన ఎఫ్‌సీడీఏ ప్రధాన కార్యాలయ భవనం
ఆధునిక భారత్‌కు నూతన నగరంగా ఫ్యూచర్ సిటీ
ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యం
ప్రణాళిక, సాంకేతికత, సుస్థిర అభివృద్ధికి ప్రతీకగా రూపకల్పన
రూ.20 కోట్ల వ్యయంతో భవన నిర్మాణం
15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆధునిక కార్యాలయం
నెట్ జీరో భవనంగా ఐజీబీసీ గుర్తింపు

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు సాకారం దిశగా కీలక ముందడుగు పడుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకోనున్న ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి బలమైన పునాది వేస్తూ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) ప్రధాన కార్యాలయం ప్రారంభానికి సిద్ధమైందని వెల్లడించారు. ఈ సందర్భంగా స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి.. బుధవారం తెలంగాణ చరిత్రలో ప్రత్యేక రోజుగా నిలవబోతోందని పేర్కొన్నారు. భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ దేశ అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేయనుందని అన్నారు.

**ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి శ్రీకారం**

భారత్ ఫ్యూచర్ సిటీ కేవలం ఒక పట్టణ అభివృద్ధి ప్రాజెక్టు మాత్రమే కాదని, ఇది ఆధునిక భారత్ ఆశయాలకు ప్రతీకగా నిలిచే నగరమని ..మిగతా 2లో



# ఇది ఎవరి జాగీరు కాదు.. నా మాతృభూమి

ప్రాంతాలు, కులాల కంటే దేశం ముఖ్యమని స్పష్టం
జాతీయ దృక్పథంతోనే రాజకీయాలు చేయాలన్న పవన్
ఉచిత పథకాలు, కుల రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు
దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి
తెలంగాణ రాజకీయాలపై పవన్ కల్యాణ్ అభిప్రాయాలు
రాజకీయ ప్రయోజనాల కంటే దేశాభివృద్ధే లక్ష్యం
జాతీయ సమగ్రతకు మోడీ నాయకత్వం అవసరమన్న జనసేన అధినేత
'దేశ ప్రయోజనాలే మా ఆలోచనల కేంద్రం' – పవన్ కల్యాణ్



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జాతీయ మీడియా సంస్థ ఏఎన్ఐకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు కీలక రాజకీయ, సామాజిక అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం, ఉచిత పథకాలు, కుల రాజకీయాలు, దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలు, తెలంగాణ రాజకీయాలు వంటి అంశాలపై ఆయన స్పష్టమైన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ దేశాన్ని ఏకం చేసిన నాయకుడని ..మిగతా 2లో

# అనుమానంతో భార్యను కాల్చిచంపిన రియల్ ఎస్టేట్ వ్యాపారి

మల్కాజిగిరిలో తెల్లవారుజామున దారుణం
భార్యతో మాట్లాడుకుందామంటూ ఇంటికి వచ్చిన భర్త
తుపాకీతో కాల్పులు జరిపి హత్య
కాల్పుల శబ్దంతో ఉలిక్కిపడ్డ స్థానికులు
గాంధీ ఆసుపత్రికి మృతదేహం తరలింపు
కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు
మూడు నెలల క్రితమే తుపాకీతో పోలీసులకు చిక్కిన నిందితుడు
మరో ఆయుధాన్ని సమకూర్చుకొని హత్యకు పాల్పడినట్లు అనుమానం
దంపతుల మధ్య విభేదాలే హత్యకు కారణమా?



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్‌లోని మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానంతో భార్యను తుపాకీతో కాల్చిచంపిన ఘటన తీవ్ర కలకలం రేపింది. మారుతీనగర్‌లో నివాసం ఉంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి అరుణ్‌కుమార్ తన భార్య నిషారాణిని కాల్చిచంపినట్లు పోలీసులు ప్రాథమికంగా ..మిగతా 2లో



02

# మోదీ నాయకత్వంలో భారత్‌కు స్వర్ణయుగం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు
ఎన్నికైన ప్రధానిగా అత్యధిక కాలం సేవలందించిన మోదీ
4,399 రోజులు చరిత్రలో నిలిచే మైలురాయి: భాజపా రాష్ట్ర అధ్యక్షుడు
140 కోట్ల మంది భారతీయుల విశ్వాసానికి ప్రతీకగా అభివర్ణన
ప్రతి రంగంలోనూ స్పష్టమైన మార్పు కనిపిస్తోందని వ్యాఖ్య
గరీబ్ కల్యాణ్ నుంచి డిజిటల్ మౌలిక సదుపాయాల వరకు ప్రస్తావన
ఆర్టికల్ 370 రద్దు కీలక నిర్ణయమని ప్రశంస

# ఈఎన్‌సీ మోహన్‌నాయక్‌కు 14 రోజుల రిమాండ్

## ఏసీబీ దాడుల్లో రూ.17.94 కోట్ల ఆదాయానికి మించిన ఆస్తులు వెలుగులోకి

16 ప్రాంతాల్లో ఏకకాల సోదాలు.. అవినీతి విశ్వరూపం బహిర్గతం
కోర్టులో హాజరు.. 14 రోజుల రిమాండ్‌తో చంచల్‌గూడ జైలుకు తరలింపు
మార్కెట్ విలువ రూ.150 కోట్లకు పైగానే ఉంటుందన్న అంచనాలు
విలాసవంతమైన భవనాలు, స్థలాలు, పెట్టుబడులపై ఏసీబీ దృష్టి
పత్రాల పరిశీలనలో భారీ స్థాయిలో ఆస్తుల గుర్తింపు
అధికార వర్గాల్లో కలకలం రేపిన ఈఎన్‌సీ అరెస్ట్



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

రహదారులు, భవనాల (ఆర్‌అండ్‌బీ) శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) మోహన్‌నాయక్ అక్రమాస్తుల కేసు తెలంగాణలో సంచలనం సృష్టించింది. ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన విస్తృత సోదాల్లో భారీ స్థాయిలో ఆస్తులు బయటపడటంతో ఈ కేసు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మంగళవారం ఉదయం ..మిగతా 2లో

# పల్లె ప్రగతికి సరికొత్త బాట

ఉపాధి హామీలో తెలంగాణకు రూ. 3,825 కోట్ల భారీ నిధులు మంజూరు
దశాబ్దాల నాటి గ్రామీణ కూలీల వ్యవస్థ స్వరూపాన్ని మార్చేస్తూ కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం
రాబోయే జులై 1వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఏకకాలంలో అధికారికంగా అమలు
60 శాతం కేంద్ర వాటాతో తెలంగాణకు రూ. 3,825.31 కోట్ల నిధులు కేటాయిస్తూ ఢిల్లీ నుండి ఉత్తర్వులు
40 శాతం రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్‌తో కలిపి రాబోయే 9 నెలల్లో పల్లెల్లో రూ. 6,375 కోట్ల భారీ వ్యయం
కేవలం మట్టి పనులకే పరిమితం కాకుండా గ్రామాల్లో శాశ్వత మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట
నకిలీ కూలీల దోపిడీకి, అవినీతికి అడ్డుకట్ట వేసేలా కఠినమైన బయోమెట్రిక్, డిజిటల్ హాజరు విధానం
వైకుంఠ ధామాలు, రైతు వేదికలు, ప్రభుత్వ పాఠశాలల ప్రహరీల నిర్మాణాలకు వెసులుబాటు
పల్లెల్లో పెరగనున్న కొనుగోలు శక్తి.. వలసల నివారణే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముందడుగు



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

దేశంలోని గ్రామీణ ప్రాంతాల ఆర్థిక వ్యవస్థను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, ఉపాధి లేక పల్లెల నుండి నగరాలకు వలస వెళ్లే సామాన్యుల ఇబ్బందులను శాశ్వతంగా నివారించడమే ప్రధాన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఒక సరికొత్త వ్యూహాత్మక చారిత్రాత్మక నిర్ణయంతో ముందుకు వచ్చింది. దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా అట్టడుగు వర్గాలకు, పేద కూలీలకు జీవనోపాధిని కల్పిస్తూ వస్తున్న 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' ..మిగతా 2లో

## ఇది ఎవరి జాగీరు కాదు..
# నా మాతృభూమి..

**మొదటిపేజీ తరువాయి**

పవన్ పేర్కొన్నారు. మోదీతో తనకు జరిగే ప్రతి చర్చ దేశ ప్రయోజనాల చుట్టూనే తిరుగుతుందని చెప్పారు. ప్రాంతాలు, కులాలు, రాజకీయ ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలే ముఖ్యమనే భావనతో తాము పనిచేస్తున్నామని వెల్లడించారు.

ఉచిత పథకాలు మరియు ఫ్రీబీల మధ్య స్పష్టమైన తేడా ఉందని పవన్ కల్యాణ్ అన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకు సంక్షేమ పథకాలు అవసరమేనని, అయితే రాజకీయ ప్రయోజనాల కోసం విచక్షణారహితంగా ఫ్రీబీలు ప్రకటించడం సరైన విధానం కాదన్నారు. ఈ అంశంపై అన్ని రాజకీయ పార్టీల్లో ఒక అవగాహనకు రావాల్సిన అవసరం ఉందని సూచించారు.

కుల రాజకీయాలపై స్పందించిన పవన్.. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఏ కులం కారణంగా ఆ స్థాయికి చేరుకున్నారని ప్రశ్నించారు. కుల రాజకీయాలను అర్థం చేసుకోవాలంటే లోతైన అవగాహన అవసరమని అభిప్రాయపడ్డారు.

**నక్సలైట్ కావాలనే ఆలోచన తనలో ఉండేది..**

తన యువకుడి దశలో నక్సలైట్ కావాలనే ఆలోచన తనలో ఉండేదని పవన్ వెల్లడించారు. అయితే తన అన్న చిరంజీవి తనను నిర్మాణాత్మక మార్గంలో నడిపించారని చెప్పారు. యువత ప్రాంతీయ విద్వేషాలు, విధ్వంసక రాజకీయాలకు దూరంగా ఉండాలని, వారు ప్రస్తుత సమస్యలకు స్పష్టమైన పరిష్కారాలను కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

**అమిత్‌షా హామీ ఇచ్చాక వివాదం ఎందుకు?**

నియోజకవర్గాల పునర్విభజన అంశంపై దక్షిణాది రాష్ట్రాల ఆందోళనల్లో తర్కం ఉందని పవన్ కల్యాణ్ అంగీకరించారు. అయితే కేంద్ర హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చిన తర్వాత కూడా ఈ అంశంపై అనవసర వివాదాలు సృష్టించడం సరికాదన్నారు. ఉత్తరదక్షిణ విభజన దేశ ప్రయోజనాలకు విరుద్ధమని స్పష్టం చేశారు. దేశ సమైక్యతను ప్రాంతాల పేరుతో దెబ్బతీయకూడదని ఆయన అన్నారు. ప్రధాని మోదీ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఇద్దరూ గుజరాత్‌కు చెందినవారేనని గుర్తు చేస్తూ, ప్రాంతీయత కంటే జాతీయత ముఖ్యమని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రులే ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం బాధాకరమన్నారు.

**తెలంగాణ రాజకీయాలపై నా దృష్టి లేదు..**

తెలంగాణ రాజకీయాలపై ప్రస్తుతం తన దృష్టి లేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తన ప్రధాన లక్ష్యం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధేనని చెప్పారు. తెలంగాణలో జనసేనకు బలమైన క్యాడర్, నాయకత్వం ఉన్నప్పటికీ అక్కడి నుంచి ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచన ప్రస్తుతం లేదన్నారు.

**ఇది ఎవరి జాగీరు కాదు..**

హైదరాబాద్‌లో తన పర్యటనలపై వస్తున్న విమర్శలకు కూడా పవన్ సమాధానం ఇచ్చారు. తన దేశంలో ఎక్కడికైనా వెళ్లే హక్కు తనకు ఉందని, హైదరాబాద్‌కు రావడానికి ఎవరి అనుమతి అవసరం లేదన్నారు. "ఇది ఎవరి జాగీరు కాదు.. ఇది నా మాతృభూమి" అంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సభ నిర్వహించేందుకు అనుమతి ఇవ్వలేదని, తెలంగాణలోకి అడుగుపెట్టనివ్వకుండా బెదిరింపులు కూడా వచ్చాయని పవన్ ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇలాంటి పరిస్థితులు ఎదురుకాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ప్రాంతీయ విద్వేష రాజకీయాలు పెరిగాయని అన్నారు. ఇక, గత 13 నెలలుగా తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని ఆరోపించిన పవన్, తన ప్రాథమిక హక్కులను హరించే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. దేశ సమైక్యతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పునరుద్ఘాటించారు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

# మోదీ నాయకత్వంలో భారత్‌కు స్వర్ణయుగం

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు
- ఎన్నికైన ప్రధానిగా అత్యధిక కాలం సేవలందించిన మోదీ
- 4,399 రోజులు చరిత్రలో నిలిచే మైలురాయి: భాజపా రాష్ట్ర అధ్యక్షుడు
- 140 కోట్ల మంది భారతీయుల విశ్వాసానికి ప్రతీకగా అభివర్ణన
- ప్రతి రంగంలోనూ స్పష్టమైన మార్పు కనిపిస్తోందని వ్యాఖ్య
- గరీబ్ కల్యాణ్ నుంచి డిజిటల్ మౌలిక సదుపాయాల వరకు ప్రస్తావన
- ఆర్టికల్ 370 రద్దు కీలక నిర్ణయమని ప్రశంస
- జాతీయ భద్రత, సరిహద్దుల బలోపేతంపై ప్రత్యేక ప్రస్తావన
- స్టార్టప్ సంస్కృతి, ఆర్థిక ఆధునికీకరణలో పురోగతి
- ఈశాన్య భారతంలో శాంతి, అభివృద్ధికి కృషి చేశారని వ్యాఖ్య
- జాతీయ పునరుజ్జీవనానికి కొత్త యుగానికి నాంది పలికారని అభిప్రాయం



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

ఎన్నికైన ప్రధాన మంత్రిగా అత్యధిక కాలం సేవలందించిన నాయకుడిగా ప్రధాని Narendra Modi చరిత్రాత్మక మైలురాయిని అధిగమించారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు N. Ramchander Rao పేర్కొన్నారు. 4,399 రోజుల పాలన భారత చరిత్రలో స్వర్ణయుగంగా నిలిచిపోతుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా స్పందించిన రామచందర్‌రావు.. మోదీ 140 కోట్ల మంది భారతీయుల విశ్వాసం, ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని తెలిపారు. గరీబ్ కల్యాణ్ కార్యక్రమాల నుంచి మహిళా సాధికారత వరకు, రైతుల సంక్షేమం నుంచి యువతకు అవకాశాల కల్పన వరకు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల అభివృద్ధి నుంచి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణం వరకు ప్రతి రంగంలోనూ స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఆర్థిక వ్యవస్థను మరింత పారదర్శకంగా, క్రమబద్ధంగా మార్చడంతో పాటు ప్రపంచ వేదికపై భారత ప్రతిష్ఠను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో మోదీ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు, బలమైన జాతీయ భద్రతా విధానం, నక్సలిజం క్షీణత, ఈశాన్య భారతంలో శాంతి, అభివృద్ధి, సరిహద్దుల బలోపేతం, విస్తృత సామాజిక భద్రతా వ్యవస్థ, ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన ఆధునికీకరణ, దేశంలో స్టార్టప్ సంస్కృతి విస్తరణ వంటి అంశాలను రామచందర్‌రావు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ పరిణామాలన్నీ భారత జాతీయ పునరుజ్జీవనానికి నాంది పలికిన కొత్త యుగానికి ప్రతీకలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ మరింత బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు.

# ఫ్యూచర్ సిటీకి తొలి అడుగు..

**మొదటిపేజీ తరువాయి**

సీఎం పేర్కొన్నారు. ప్రపంచంలోని అత్యుత్తమ నగరాలతో పోటీ పడగలిగే విధంగా దీనిని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

సమగ్ర ప్రణాళిక, అత్యాధునిక సాంకేతికత, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి అంశాలను సమన్వయం చేస్తూ ఫ్యూచర్ సిటీని నిర్మించనున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూపొందించే ఈ నగరం దేశంలోనే ఆదర్శ నగరంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**రికార్డు సమయంలో భవన నిర్మాణం**

ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయ భవనం కేవలం ఆరు నెలల వ్యవధిలోనే పూర్తయిందని సీఎం వెల్లడించారు. ప్రభుత్వ సంకల్పం, అధికారుల సమన్వయంతో అత్యంత వేగంగా నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.



రూ.20 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ భవనం 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకుంది. భవిష్యత్ నగర నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలు, పాలన, పర్యవేక్షణ కార్యకలాపాలకు ఇది కేంద్ర బిందువుగా మారనుంది.

**నెట్ జీరో భవనంగా గుర్తింపు**

ప్రారంభానికి ముందే ఎఫ్‌సీడీఏ భవనం ప్రతిష్ఠాత్మక గుర్తింపు పొందింది. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ) ఈ భవనాన్ని నెట్ జీరో బిల్డింగ్‌గా గుర్తించింది. ఇంధన వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణ అనుకూల సాంకేతికతను ఉపయోగించడం, కార్బన్ ఉద్గారాలను నియంత్రించే విధంగా నిర్మాణం చేపట్టడం వల్ల ఈ గుర్తింపు లభించినట్లు అధికారులు తెలిపారు. పర్యావరణ హిత నిర్మాణాలకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ గుర్తింపు నిదర్శనమని పేర్కొంటున్నారు.

**సాయంత్రం సీఎం ప్రారంభోత్సవం**

బుధవారం సాయంత్రం 5.30 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. అనంతరం నిర్వహించే బహిరంగ సభలో ఆయన ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు లక్ష్యాలు, అభివృద్ధి ప్రణాళికలు, రాష్ట్ర భవిష్యత్ విజన్‌పై ప్రసంగించనున్నారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు తెలంగాణ అభివృద్ధి చరిత్రలో కీలక అధ్యాయంగా నిలవనుండగా, రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా, ఆధునిక పట్టణాభివృద్ధికి ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుందని ప్రభుత్వం భావిస్తోంది.

# పల్లె ప్రగతికి సరికొత్త బాట

**మొదటిపేజీ తరువాయి**

(MGNREGS) యొక్క పాత స్వరూపాన్ని కేంద్రం పూర్తిగా మార్చేస్తోంది. దాని స్థానంలో 'జీరాంజీ' (Jeeramji) అనే సరికొత్త వినూత్న విప్లవాత్మక పథకాన్ని ప్రవేశపెడుతోంది. పాత లోపాలను సవరిస్తూ పల్లె ప్రజలకు మరింత లబ్ధి చేకూర్చేలా ఈ కొత్త వ్యవస్థను రూపొందించారు.

కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా డిజైన్ చేసిన ఈ సరికొత్త 'జీరాంజీ' పథకం రాబోయే జులై 1వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాలలో ఏకకాలంలో అధికారికంగా అమలులోకి రానుంది. ఈ నూతన విధానం కింద తెలంగాణ రాష్ట్రానికి పెద్ద ఎత్తున అభివృద్ధి నిధులను మంజూరు చేస్తూ కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన ఉత్తర్వులను జారీ చేసింది. కేంద్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఢిల్లీలో వెల్లడించిన తాజా నివేదికల ప్రకారం.. ప్రస్తుత 202627 ఆర్థిక సంవత్సరానికి గానూ మిగిలి ఉన్న తొమ్మిది నెలల కాలానికి ఈ నిధుల కేటాయింపులు జరిగాయి. కొత్త నిబంధనల ప్రకారం.. ఈ నూతన 'జీరాంజీ' పథకంలో అయ్యే మొత్తం ఖర్చులో కేంద్ర ప్రభుత్వ వాటా 60 శాతంగా ఉంటుంది. ఈ 60 శాతం వాటా కింద తెలంగాణ రాష్ట్ర ప్రగతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రూ. 3,825.31 కోట్లను కేటాయిస్తూ కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మంగళవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ వేల కోట్ల నిధులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా రాష్ట్ర ప్రభుత్వ అధికారిక ఖజానా (అకౌంట్లకు) చేరనున్నాయి.

ఈ కేటాయింపుల పట్ల తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ హర్షం వ్యక్తం చేస్తోంది.నూతన జీరాంజీ పథకం మార్గదర్శకాల ప్రకారం.. రాబోయే తొమ్మిది నెలల పరిమిత కాలంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది గ్రామ పంచాయతీలలో వివిధ రకాల గ్రామీణాభివృద్ధి పనుల కోసం మొత్తం రూ. 6,375.52 కోట్లను ఖర్చు చేయాల్సి ఉంటుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ భారీ నిధుల సముదాయంతో తెలంగాణలోని పల్లె ప్రాంతాలలో మునుపెన్నడూ లేని విధంగా సరికొత్త పనుల జాతర ప్రారంభం కానుంది. ప్రతి గ్రామానికి వారి జనాభా ప్రాతిపదికన ఈ నిధులను విభజించి పనుల జాబితాను సిద్ధం చేస్తున్నారు.

ఈ పథకంలో కేంద్రం అందించే 60 శాతం నిధులు పోగా, మిగిలిన 40 శాతం మ్యాచింగ్ గ్రాంట్ నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన సొంత వనరుల నుంచి తప్పనిసరిగా సమకూర్చుకోవాలని కేంద్ర ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. దీని ప్రకారం తెలంగాణ ప్రభుత్వం తన 40 శాతం వాటా కింద రూ. 2,550.21 కోట్లను బడ్జెట్ నుండి వెచ్చించి ఈ పనులను విజయవంతంగా నిర్వహించాల్సి ఉంటుంది. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం తన వాటా సొమ్మును సకాలంలో విడుదల చేయకపోతే, కేంద్ర నిధుల వినియోగంలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తి నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉంటుందని హెచ్చరించింది. గతంలో ఉన్న పాత ఉపాధి హామీ పథకంతో పోలిస్తే ఈ నూతన 'జీరాంజీ' పథకంలో కేంద్రం కొన్ని విప్లవాత్మక మార్పులు చేసింది. గతంలో కేవలం మట్టి పనులు, పిచ్చిమొక్కల తొలగింపు వంటి తాత్కాలిక కూలీ పనులకే నిధులు ఎక్కువగా ఖర్చయ్యేవి. కానీ ఈ కొత్త పథకంలో అలా కాకుండా, గ్రామీణ ప్రాంతాలలో శాశ్వత మౌలిక వసతుల కల్పనకు, ప్రభుత్వ ఆస్తుల సృష్టికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. దీనివల్ల ప్రభుత్వ ధనం వృథా కాకుండా పల్లెల్లో శాశ్వత కట్టడాలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయి.

ఈ పథకం కింద మంజూరయ్యే వేల కోట్ల నిధులను గ్రామాల్లోని అత్యంత అవసరమైన రంగాలు, నిర్మాణాలకే వాడుకోవాలని కేంద్రం స్పష్టమైన గైడ్‌లైన్స్ ఇచ్చింది. తెలంగాణ పల్లెల్లో ఇప్పటికే నిర్మించిన అంతర్గత సీసీ రహదారులు, వైకుంఠ ధామాలు (శ్మశాన వాటికలు), రైతుల కోసం ఏర్పాటు చేసిన రైతు వేదికల ఆధునీకరణ మరియు నిర్వహణకు ఈ నిధులను వాడుకోవచ్చు.

## అనుమానంతో భార్యను కాల్చిచంపిన
# రియల్ ఎస్టేట్ వ్యాపారి

**మొదటిపేజీ తరువాయి**

నిర్ధారించారు. ఈ ఘటన తెల్లవారుజామున చోటుచేసుకోవడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. అరుణ్‌కుమార్, నిషారాణి దంపతుల మధ్య కొంతకాలంగా కుటుంబ కలహాలు కొనసాగుతున్నాయి. వ్యక్తిగత విభేదాలు, అనుమానాల కారణంగా ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మాట్లాడుకుని సమస్యను పరిష్కరించుకుందామని చెప్పిన అరుణ్‌కుమార్ మరో వ్యక్తితో కలిసి తెల్లవారుజామున ఇంటికి చేరుకున్నాడు.

అయితే చర్చ పేరుతో ఇంటికి వచ్చిన అతడు అకస్మాత్తుగా తుపాకీ బయటకు తీసి నిషారాణిపై కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. బుల్లెట్లు తగలడంతో ఆమె తీవ్రంగా గాయపడగా, రక్తస్రావం అధికమై ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయింది.

**కాల్పుల శబ్దంతో పరుగులు తీసిన స్థానికులు**

ఇంట్లో నుంచి ఒక్కసారిగా కాల్పుల శబ్దాలు వినిపించడంతో చుట్టుపక్కల నివాసితులు భయాందోళనకు గురయ్యారు. ఏం జరిగిందో తెలుసుకునేందుకు బయటకు వచ్చిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మల్కాజిగిరి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలంలో లభించిన ఆధారాలను సేకరించి కేసు నమోదు చేశారు.

**కుటుంబ నేపథ్యం వెలుగులోకి**

దర్యాప్తులో భాగంగా అరుణ్‌కుమార్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. మొదటి భార్యకు విడాకులు ఇచ్చిన అనంతరం ఆమె సోదరిని ప్రేమ వివాహం చేసుకున్నాడని పోలీసులు గుర్తించారు. వివాహానంతరం కొంతకాలం సజావుగానే సాగిన సంసారం, ఇటీవల విభేదాల కారణంగా ఉద్రిక్తంగా మారినట్లు సమాచారం.దంపతుల మధ్య నెలకొన్న విభేదాలు, అనుమానాలు క్రమంగా పెరిగి చివరకు ఈ దారుణానికి దారితీసి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. అయితే హత్యకు గల ఖచ్చితమైన కారణాలపై ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది.

**తుపాకీ వ్యవహారంపై పోలీసుల దృష్టి**

ఈ కేసులో అత్యంత కీలకంగా మారిన అంశం హత్యకు ఉపయోగించిన తుపాకీ. మూడు నెలల క్రితం అంబర్‌పేట ప్రాంతంలో పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల సమయంలో అరుణ్‌కుమార్ వద్ద తుపాకీ లభించినట్లు సమాచారం. ఆ సమయంలో ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు సంబంధిత కేసు నమోదు చేశారు. అయితే ఆ ఘటన తర్వాత పాతబస్తీ ప్రాంతానికి చెందిన కొందరు స్నేహితుల ద్వారా మరో తుపాకీని సమకూర్చుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అదే ఆయుధంతో నిషారాణిని కాల్చిచంపినట్లు భావిస్తున్నారు. హత్యకు ఉపయోగించిన ఆయుధం ఎక్కడి నుంచి వచ్చింది? దానిని ఎవరు అందించారు? అనే కోణాల్లో కూడా పోలీసులు విచారణ చేపట్టారు.

**అన్ని కోణాల్లో దర్యాప్తు**

ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు హత్య, అక్రమ ఆయుధాల వినియోగం, నిందితుడికి సహకరించిన వ్యక్తుల పాత్ర తదితర అంశాలపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. ఘటన సమయంలో అరుణ్‌కుమార్‌తో పాటు వచ్చిన వ్యక్తి పాత్రపైనా విచారణ కొనసాగుతోంది. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పోస్టుమార్టం నివేదిక, ఫోరెన్సిక్ ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా పూర్తి వివరాలను వెల్లడించనున్నట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ కలహాలు, అనుమానాలు చివరకు ఓ మహిళ ప్రాణాలను బలిగొన్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

# ఈఎన్‌సీ మోహన్‌నాయక్‌కు 14 రోజుల రిమాండ్

**మొదటిపేజీ తరువాయి**

నుంచి రాత్రివరకు సాగిన సోదాల్లో మోహన్‌నాయక్ కుటుంబ సభ్యులు, బంధువులు, అనుబంధ వ్యక్తులకు చెందిన పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించిన అధికారులు గణనీయమైన స్థిర, చరాస్తులను గుర్తించారు. సోదాల అనంతరం మోహన్‌నాయక్‌ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు విచారణ జరిపి న్యాయస్థానంలో హాజరుపర్చారు. కేసును పరిశీలించిన కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. దీంతో మోహన్‌నాయక్‌ను చంచల్‌గూడ కేంద్ర కారాగారానికి తరలించారు.

**16 ప్రాంతాల్లో ఏకకాల సోదాలు**

ఏసీబీ అధికారులు అత్యంత గోప్యంగా రూపొందించిన కార్యాచరణలో భాగంగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మొత్తం 16 ప్రాంతాల్లో ఒకేసారి దాడులు నిర్వహించారు. మోహన్‌నాయక్‌కు సంబంధించిన నివాసాలు, కార్యాలయాలు, బంధువుల ఇళ్లు, పెట్టుబడులు ఉన్నట్లు అనుమానించిన ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు తనిఖీలు చేపట్టాయి.ఈ సోదాల్లో భూములు, విలాసవంతమైన భవనాలు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాల్లో పెట్టుబడులు, బ్యాంకు డిపాజిట్లు, బంగారం, ఇతర ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. స్వాధీనం చేసుకున్న పత్రాల పరిశీలనలో భారీ స్థాయిలో అక్రమాస్తులు ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది.

**రూ.17.94 కోట్ల ఆదాయానికి మించిన ఆస్తులు**

ఏసీబీ ప్రాథమిక అంచనాల ప్రకారం మోహన్‌నాయక్‌కు సంబంధించిన ఆదాయ వనరులను పరిశీలించిన తర్వాత ఆయన పేరుతో పాటు కుటుంబ సభ్యులు, అనుబంధ వ్యక్తుల పేర్లలో నమోదైన ఆస్తుల విలువను లెక్కించారు. ఈ క్రమంలో ఆయన చట్టబద్ధమైన ఆదాయంతో పోలిస్తే రూ.17.94 కోట్ల మేరకు అధికంగా ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. అధికారిక లెక్కల ప్రకారం ఈ మొత్తం ఆదాయానికి మించిన ఆస్తుల విలువగా నమోదైనా, వాస్తవానికి బహిరంగ మార్కెట్‌లో వీటి ధర మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాలు, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఉన్న భూముల ప్రస్తుత మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకుంటే ఆస్తుల మొత్తం విలువ రూ.150 కోట్లకు మించి ఉండొచ్చని అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

**మార్కెట్ విలువపై ప్రత్యేక దృష్టి**

ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువలకు, వాస్తవ మార్కెట్ ధరలకు మధ్య భారీ వ్యత్యాసం ఉండటం వల్ల ఏసీబీ లెక్కలు మరియు వాస్తవ ఆస్తి విలువల్లో తేడా కనిపించే అవకాశం ఉంది. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టిన ప్రాంతాల్లో ప్రస్తుతం భూముల ధరలు పలుమార్లు పెరగడంతో మోహన్‌నాయక్‌కు సంబంధించిన ఆస్తుల నిజమైన విలువ మరింత ఎక్కువగా ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. దీనిపై మరింత స్పష్టత కోసం స్వాధీనం చేసుకున్న పత్రాలు, రిజిస్ట్రేషన్ రికార్డులు, బ్యాంకు లావాదేవీలు, పెట్టుబడి వివరాలను సమగ్రంగా విశ్లేషిస్తున్నట్లు సమాచారం.

**అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు ముమ్మరం**

ఈ కేసులో కేవలం గుర్తించిన ఆస్తులకే పరిమితం కాకుండా వాటి మూలాలపై కూడా ఏసీబీ దృష్టి సారించింది. అధికారిక వేతనం, ఇతర చట్టబద్ధ ఆదాయ వనరులతో పోలిస్తే భారీ స్థాయిలో ఆస్తులు ఎలా సమకూరాయనే అంశంపై లోతైన విచారణ కొనసాగుతోంది. అలాగే బినామీ పేర్లతో ఆస్తులు కొనుగోలు చేశారా? కుటుంబ సభ్యులు లేదా సన్నిహితుల పేర్లను ఉపయోగించారా? అనే కోణాల్లో కూడా దర్యాప్తు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అవసరమైతే ఆర్థిక లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిట్ కూడా నిర్వహించే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

**అధికార వర్గాల్లో కలకలం**

రాష్ట్ర ప్రభుత్వంలో కీలకమైన రహదారులు, భవనాల శాఖలో అత్యున్నత ఇంజినీరింగ్ పదవిలో ఉన్న అధికారి అక్రమాస్తుల కేసులో అరెస్టు కావడం అధికార వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ప్రభుత్వ శాఖల్లో అవినీతి ఆరోపణలపై ఇప్పటికే పలు కేసులు నమోదవుతున్న తరుణంలో ఈ సంఘటన మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రత్యేకించి భారీ ప్రాజెక్టులు, నిర్మాణ పనులు, కాంట్రాక్టు వ్యవహారాలతో సంబంధం ఉన్న శాఖలో ఉన్నతాధికారి స్థాయిలో ఇలాంటి ఆరోపణలు రావడం పట్ల వివిధ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

**మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం**

ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న పత్రాల పరిశీలన కొనసాగుతుండటంతో రానున్న రోజుల్లో మరిన్ని ఆస్తుల వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది. బ్యాంకు ఖాతాలు, పెట్టుబడులు, షేర్లు, బీమా పాలసీలు, ఇతర ఆర్థిక సాధనాల్లో ఉన్న పెట్టుబడులపై కూడా అధికారులు దృష్టి సారించారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత అక్రమాస్తుల అసలు పరిమాణం, వాటి సేకరణకు సంబంధించిన పూర్తి వివరాలు బయటపడే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, ఏసీబీ తదుపరి చర్యలపై అందరి దృష్టి నిలిచింది.



## ప్రత్యేక పూజలతో మోదీ పాలన వార్షికోత్సవం

- **దేశాభివృద్ధి కోసం స్వామివారికి మొక్కులు**

**కీసర, జూన్ 10(ప్రజా క్షేత్రం):**

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు, అర్చనలు చేశారు. దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్ల దేశం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తోందని నాయకులు పేర్కొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన పోలేబోయిన గోపాల్

**వలిగొండ జూన్ 10(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన పోలేబోయిన గోపాల్ గ్రామ అభివృద్ధి కొరకు తన వంతు సహాయంగా గ్రామ సర్పంచ్ సలిగంజి పృధ్వి, పంచాయతీ సెక్రటరీ పి నవనీత లకు 5000/రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా వారిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోలేబోయిన లింగస్వామి, టీచర్ రేవతి, అంగన్వాడీ టీచర్ సలిగంజి మణెమ్మ, వార్డు మెంబర్లు గాజుల లక్ష్మమ్మ, పాలకూర్ల బాలమ్మ, సంగిశెట్టి సంతోష, కట్ట లావణ్య, మంటిపల్లి నరేష్ పాల్గొన్నారు.






## రోడ్ల దుస్థితి పై బిజెపి పోరు దీక్ష

- **మంజూరైన రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలి - శ్రీరాములు అందెల**
- **కేవలం శంకుస్థాపనలకే పరిమితం అవుతున్న అభివృద్ధి పనులు - శ్రీరాములు అందెల**

**మహేశ్వరం జూన్ 10(ప్రజాక్షేత్రం):**

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షులు యదీష్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రోడ్డు సమస్యలను గుర్తించి అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు మండల వ్యాప్తంగా బిజెపి శ్రేణులు పోరు దీక్షను చేపట్టిన సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు మండల వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి దీక్షా శిబిరాలకు చేరుకొని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ మహేశ్వరం మండలంలో అనేక రహదారులు అధ్వాన్న స్థితిలో ఉన్నప్పటికీ ప్రభుత్వం వాటి మరమ్మతులు, అభివృద్ధి పనులపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికే మంజూరు చేసిన అనేక రోడ్ల అభివృద్ధి పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. కేవలం శంకుస్థాపనలు చేసి ప్రచార ఆర్భాటానికి పరిమితమవుతున్న పాలకులు, ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులను పూర్తి చేయడంలో స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మరియు రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యారని ఆరోపించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రోడ్లు మరింత దెబ్బతిని ప్రజల రాకపోకలకు ఆటంకంగా మారాయని, వెంటనే మంజూరైన రోడ్ల పనులను ప్రారంభించి పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి బీజేపీ మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి కుండే వెంకటేష్, కాసాని వెంకటేష్ గౌడ్, కుండే కుమార్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి పాండు నాయక్, దేశ్యా నాయక్, యాదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, బిజెపి సీనియర్ నాయకులు, సర్పంచ్ యాదయ్య, యువ మోర్చా అధ్యక్షులు సర్పంచ్ వినోద్ నాయక్, సర్పంచ్ నరసింహ, మాజీ సర్పంచ్ లు శంకర్, రఘుపతి, కృష్ణ, వివిధ మోర్చాల అధ్యక్షులు పాండు, కృష్ణ, మాధవ్, శక్తి కేంద్ర ఇన్చార్జిలు మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.




# రోడ్డు భద్రతకు ఉమ్మడి కార్యాచరణ

- **'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో పోలీసులకు పూర్తి సహకారం: మున్సిపల్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి**

**నేరెడ్మెట్, జూన్ 10(ప్రజా క్షేత్రం):**

రోడ్డు ప్రమాదాల నివారణ, భద్రతా చర్యల బలోపేతానికి తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం నాలుగో దశలో భాగంగా మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆధ్వర్యంలో బుధవారం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ఐదు ప్రధాన బ్లాక్‌స్పాట్ల వద్ద డీసీపీ స్థాయి అధికారులు, సంబంధిత శాఖల ప్రతినిధులతో కలిసి ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కమిషనరేట్ పరిధిలో 401.8 కిలోమీటర్ల రోడ్డు నెట్‌వర్క్ ఉండగా, ఈ ఏడాది జనవరి నుంచి మే వరకు 1,466 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. వీటిలో 134 ప్రాణాంతక ప్రమాదాల్లో 143 మంది మరణించినట్లు అధికారులు వెల్లడించారు. సమీక్షలో 43 బ్లాక్‌స్పాట్లు, 20 హాట్‌స్పాట్లను తక్షణ జోక్యం అవసరమైన ప్రాంతాలుగా గుర్తించారు.

విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్65) అత్యంత ప్రమాదకర మార్గంగా తేలింది. ఈ మార్గంలో మే నెల వరకు 259 ప్రమాదాలు చోటుచేసుకుని 17 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. ప్రమాదాల నివారణకు బ్లాక్‌స్పాట్ల సవరణ, హెచ్చరిక బోర్డుల ఏర్పాటు, హైవే పెట్రోలింగ్ బలోపేతం, ట్రాఫిక్ అమలు చర్యలను మరింత కట్టుదిట్టం చేయనున్నట్లు వెల్లడించారు.అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంలో నిర్లక్ష్యమే ప్రమాదాలకు ప్రధాన కారణాలని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో సహాయం చేసే వారికి 'రాహ్‌వీర్' పథకం కింద రూ.25 వేల నగదు ప్రోత్సాహకం అందజేస్తామని తెలిపారు. రోడ్డు భద్రత విషయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాద మరణాలను తగ్గించేందుకు కృషి చేయాలని సూచించారు.




ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి పాల్గొన్నారు. రోడ్డు భద్రత చర్యల అమలులో పోలీసు శాఖకు జీహెచ్‌ఎంసీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతులు, హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసు శాఖ కోరిన అన్ని రకాల అక్సెసరీస్, రోడ్డు భద్రతకు అవసరమైన ఏర్పాట్లను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. పోలీసు శాఖ, జీహెచ్‌ఎంసీ, రవాణా శాఖతో పాటు ఇతర భాగస్వామ్య విభాగాలు సమన్వయంతో పనిచేస్తే ప్రమాదాలను మరింత సమర్థవంతంగా నియంత్రించవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు భద్రతకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## ఎలిఫెంట్ ఎన్‌క్లేవ్‌లో రూ.55 లక్షల సీసీ రోడ్డు ప్రారంభం

**నాగారం, జూన్ 10(ప్రజా క్షేత్రం):**

ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం డివిజన్‌లో ఎలిఫెంట్ ఎన్‌క్లేవ్ కాలనీలో రూ.55 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును బోడుప్పల్ మాజీ మేయర్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు తోటకూర అజయ్ యాదవ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. కాలనీల అభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు పంబాల రమేష్, జీవన్ రెడ్డి, పరవత్ రెడ్డి, మంచాల ప్రవీణ్, మద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, పొట్ట శ్రీశైలం, భూమయ్య యాదవ్, బాలరాజ్ యాదవ్, అన్నంరాజు సురేష్, పొట్ట విఘ్నేశ్వర్, మహిపాల్ రెడ్డి, సోమిరెడ్డి, వినోద్, సుమతి హరిదాసన్, కాలనీ ప్రెసిడెంట్ వాసు, ఆల్ కాలనీస్ ప్రెసిడెంట్ వేణుగోపాలరావు, జనరల్ సెక్రటరీ ప్రవీణ్ రాజు, కాలనీ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.






## రైతుల ఆదాయం పెంపే లక్ష్యం.. శాఖల సమన్వయంపై కలెక్టర్ ఫోకస్

- **క్షేత్రస్థాయిలో సమస్యల గుర్తింపు, మండలాల వారీగా సమగ్ర నివేదికలకు ఆదేశం**
- **కలెక్టర్ చిత్ర మిశ్రా**

**కరీంనగర్, జూన్ 10(ప్రజాక్షేత్రం):**

రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా వ్యవసాయ అనుబంధ శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టు పరిశ్రమ, ఉద్యానవన, మత్స్య, పశుసంవర్ధక, వ్యవసాయ శాఖల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, రైతులకు అందుతున్న పథకాలు, వాటి ప్రగతి వివరాలను కలెక్టర్‌కు నివేదించారు. రైతుల సమస్యలను తెలుసుకోవడానికి అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ సూచించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి రైతుకు చేరేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. మండలాల వారీగా సాగు భూముల విస్తీర్ణం, పంటల వివరాలు, ఆయిల్‌పామ్, వరి, పత్తి, మొక్కజొన్న, కూరగాయలు, పూలు, పండ్ల తోటల సాగు, భూముల స్వరూపం, వర్షపాతం పరిస్థితులు, రైతు వేదికల సేవలు, రైతులకు అనుకూలప్రతికూల అంశాలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో మండల వ్యవసాయ అధికారులను నోడల్ అధికారులుగా నియమిస్తూ సమన్వయ బాధ్యతలు అప్పగించారు. జిల్లా వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన సమస్యలను వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత, నూతన సాగు విధానాలపై అవగాహన పెంపొందించేందుకు త్వరలో వ్యవసాయ విస్తరణ అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మిని ఆదేశించారు.

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులకు పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ సాగు విధానాలపై అవగాహన కల్పిస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి తెలిపారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటల సాగును ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, డివిజన్, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## యూపీఐ లంచాల గుట్టురట్టు.. ఏసీబీకి చిక్కిన సీనియర్ అసిస్టెంట్

**కరీంనగర్, జూన్ 10(ప్రజాక్షేత్రం):**

బిల్లుల క్లియరెన్స్ కోసం కాంట్రాక్టర్ల నుంచి లంచాలు వసూలు చేస్తున్న జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రాధికను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు బుధవారం అరెస్టు చేశారు. ఐసీడీఎస్‌కు కోడిగుడ్లు, పప్పులు సరఫరా చేసే కాంట్రాక్టర్ల నుంచి యూపీఐ లావాదేవీల ద్వారా రూ.2,37,500 మేర అక్రమంగా వసూలు చేసినట్లు ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది.

సరఫరాదారుల బిల్లులను త్వరగా క్లియర్ చేయడం, పెండింగ్ ఫైళ్లను ముందుకు కదిలించడం కోసం రాధిక డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. నగదు రూపంలో కాకుండా యూపీఐ ద్వారా డబ్బులు తీసుకోవడంతో పాటు, కొన్ని లావాదేవీలు బినామీ ఖాతాల ద్వారా జరిగినట్లు అధికారులు గుర్తించారు.



అందిన ఫిర్యాదుల ఆధారంగా చేపట్టిన విచారణలో ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆధారాలు సేకరించిన ఏసీబీ అధికారులు రాధికను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంలో మరెవరైనా పాత్ర ఉందా, గతంలో కూడా ఇలాంటి వసూళ్లు జరిగాయా అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా వెలుగులోకి రావాల్సి ఉంది. ఏసీబీ విచారణ పూర్తయిన తర్వాత మరిన్ని అంశాలు బయటపడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## డ్యూటీకి వెళ్లి అదృశ్యమైన యువతి

**కాప్రా, జూన్ 10(ప్రజా క్షేత్రం):**

డ్యూటీకి వెళ్లిన ఓ యువతి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌లో అదృశ్యం కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం.. కాప్రా హైటెన్షన్ లేన్‌కు చెందిన జి. వర్ష(19) పారామెడికల్ డిగ్రీ తొలి సంవత్సరం పూర్తి చేసి, స్థానికంగా ఉన్న ఓ స్కిన్‌కేర్ ఆస్పత్రిలో పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తోంది. ఈ నెల 9న ఉదయం విధులకు వెళ్లిన ఆమె సాయంత్రం ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా స్విచ్‌ఆఫ్‌గా వచ్చింది. బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఆమె తల్లి జి. రుక్మిణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వర్ష ఎత్తు 5 అడుగుల 4 అంగుళాలు ఉండగా, తెలుగు, ఇంగ్లిష్, తమిళం, హిందీ భాషలు మాట్లాడగలదని తెలిపారు. ఇంటి నుంచి బయలుదేరే సమయంలో ఎల్లో టాప్,



వైట్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లిన మహిళలు

**మహేశ్వరం జూన్ 10(ప్రజాక్షేత్రం):**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు సమతా ప్రకాష్ మాట్లాడుతూ... ఫ్యూచర్ సిటీ ఓపెనింగ్ కీ స్వచ్ఛందంగా మహిళలు పెద్ద ఎత్తున తరలిరావడం జరిగిందన్నారు. ఇంటర్నేషనల్ ఫ్యూచర్ సిటీ నీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా.. రేపటి తరానికి ముందుగానే ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేయడం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కెఎల్‌ఆర్ ఆదేశాల మేరకు...గ్రామ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభకు మహిళలు తరలివెల్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో.. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు సమతా ప్రకాష్ తోపాటు.. మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది.





ప్రజాక్షేత్రం
తెలుగు దినపత్రిక
11.06.2026
గురువారం | హైదరాబాద్



# కలెక్టరేట్ ఎదుట సీపీఐ ధర్నా

- **ఇంధన, గ్యాస్ ధరల పెంపును వెంటనే తగ్గించాలి: చాడ వెంకటరెడ్డి**

**కరీంనగర్, జూన్ 10(ప్రజాక్షేత్రం):**

పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి ప్రజలపై రోజురోజుకు ఆర్థిక భారం పెంచుతోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను నిరంతరం పెంచుతూ ప్రజల జీవన వ్యయాన్ని మరింత భారంగా మార్చిందన్నారు. మోదీ పాలనలో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ప్రభావం నిత్యావసర వస్తువుల ధరలపై కూడా పడుతోందని, దీంతో పేదలు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక, ఉద్యోగ వర్గాలకు వ్యతిరేకంగా విధానాలు అమలు చేస్తోందని చాడ వెంకటరెడ్డి విమర్శించారు. జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన నిధుల విషయంలో రాష్ట్రాలపై అదనపు భారం మోపుతున్నారని ఆరోపించారు. గతంలో కేంద్రం అధిక శాతం నిధులు భరించేదని, ప్రస్తుతం రాష్ట్రాల వాటాను పెంచడం వల్ల రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు.

అలాగే లేబర్ కోడ్లు, ఇతర విధానాల ద్వారా కార్మికుల హక్కులను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడానికి ఈ నెల 18 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహించి ప్రజలను చైతన్యపరుస్తామని తెలిపారు. ఇంధన ధరల పెంపును ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా సీపీఐ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ధర్నాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ కలప పట్టివేత

- **5ఎడ్ల బండ్లు స్వాధీనం**

**కొత్తగూడ జూన్ 10(ప్రజాక్షేత్రం):**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఓటాయి, కోనాపురం అటవీ ప్రాంతాల్లోనుండి అక్రమ కల్ప రవాణా చేస్తున్న కల్పనను స్వాధీనం చేసుకున్న కొత్తగూడ అటవీ శాఖ అధికారులు ములుగు జిల్లా సర్వపురం అటవీ ప్రాంతం నుండి ఓటాయి అడవి నుండి నర్సంపేట పరిధిలోని మూడు చెక్కల పల్లి తండా వాసులు 5 ఎడ్ల బండ్లలో తరలిస్తున్న టేకు, బిలుగు దుంగలను అధికారులు పట్టుకున్నారు. 5 ఎడ్లబండలోని కలపను, బండ్లను స్వాధీనం చేసుకున్నారు. కలపను స్వాధీనం చేసుకొని రెండు ట్రాక్టర్లలో కొత్తగూడ రేంజ్ కి తరలించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



# ఇంద్రపాలనగరం లో ముత్యాలమ్మ గుడి పనులను పరిశీలించిన పూస బాల కిషన్

**వలిగొండ జూన్ 10(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామంలో ముత్యాలమ్మ గుడి పనులను యాదాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు పూస బాలకిషన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు గుడి వరకు నాలుగు కరెంట్ స్తంభాలు వైరును ఏర్పాటు చేశారు. కాలనీ నుండి గుడి వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతరాజు సుధాకర్, బందెల క్రిస్టఫర్, కొలుకులపల్లి చంద్రయ్య, కొలుకులపల్లి యాదగిరి, మహేష్ మల్లయ్య, భూతం కుమార్, సంభోగు బాలస్వామి, భాజ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



# కాలనీల అభివృద్ధి – డ్రైనేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- **ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**మహేశ్వరం జూన్ 10(ప్రజాక్షేత్రం):**

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ సర్కిల్ 57వ డివిజన్ నాదర్గుల్ అల్మాస్గూడ ప్రాంతంలోని స్వేచ్ఛ నివాస్, సౌభాగ్యపురంలో పర్యటించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంలో కార్పొరేటర్ల సమన్వయంతో ప్రారంభమైన కొన్ని అభివృద్ధి పనులు మధ్యలో నిలిచిపోయిన నేపథ్యంలో వాటిని తిరిగి పూర్తి చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. గత సంవత్సరం కాలంగా స్వేచ్ఛ నివాస్, సౌభాగ్యపురం ప్రాంతాల్లో డ్రైనేజ్ నీరు రోడ్లపైనే ప్రవహిస్తూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా గతంలో ప్రతిపాదించిన ఎస్ఎన్డీపీ నాలా పనులను మళ్లీ ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పనులకు పరిపాలనా అనుమతులు తీసుకుని టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలో పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని చెప్పారు. దాదాపు ఏడాది నుంచి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ముగింపు పలికి భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా ప్రస్తుతం ఉన్న డ్రైనేజ్ వ్యవస్థను కూడా అప్‌గ్రేడ్ చేసి వర్షపు నీటి ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గతంలో తీర్మానించిన కొన్ని అభివృద్ధి పనులు మధ్యలో నిలిచిపోయిన నేపథ్యంలో కమిషనర్‌తో చర్చించి వాటిని తిరిగి ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. డ్రైనేజ్, రోడ్లు తదితర పనులకు బడ్జెట్ విడుదల చేయాలని కోరినట్లు చెప్పారు. దాదాపు 800 అభివృద్ధి పనులపై అధికారులు సమీక్ష నిర్వహిస్తున్నారని, నివేదికలు వచ్చిన వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా కాలనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్థానికంగా ఉన్నటువంటి నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా - శాశ్వత పరిష్కారాలే మా లక్ష్యం” అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సమ్ రెడ్డి వెంకట్ రెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, రామిడి రామిరెడ్డి, ముత్యాల కృష్ణ, ఏనుగు రామిరెడ్డి, తుఫాన్ రెడ్డి, ముత్యం రెడ్డి, సత్తిరెడ్డి, కోటగిరి జంగయ్య, మహిళా నాయకురాళ్లు జాలే సరిత రెడ్డి, ఆకుల సరిత, గీత మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





# నకిలీ విత్తనాలను అరికట్టాలి

- **సిపిఎం డిమాండ్**

**వలిగొండ జూన్ 10(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో లైసెన్స్ లేకుండా విత్తనాల విక్రయాలు నిర్వహిస్తున్న దుకాణాలపై వెంటనే చర్యలు తీసుకుని నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజా సంఘాల ప్రతినిధుల సమావేశం తుర్కపల్లి సురేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ గత సీజన్లో నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. పుట్టగొడుగుల్లా పెరుగుతున్న విత్తనాల దుకాణాల వల్ల రైతులు మోసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. లైసెన్స్ లేని దుకాణాలపై తహసీల్దార్, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, రైతులను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని వారు కోరారు. అలాగే ప్రస్తుత సాగు సీజన్కు అవసరమైన ఎరువులు, పురుగుమందులు సమృద్ధిగా అందుబాటులో ఉంచడంతో పాటు సబ్సిడీపై రైతులకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రజాసేవలో ముందుండే లాలప్పకు జన్మదిన శుభాకాంక్షలు

- **ఘనంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి లాలప్ప జన్మదిన వేడుకలు**

**పెద్దేముల్, జూన్ 10(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి లాలప్ప జన్మదిన వేడుకలను పెద్దేముల్ మేజర్ గ్రామ పంచాయతీ సిబ్బంది, తోటి ఉద్యోగులు బుధవారం గ్రామ పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి లాలప్పకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిబ్బంది మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలందించడంలో లాలప్ప కృషి అభినందనీయమని కొనియాడారు. గ్రామ పంచాయతీ పరిపాలనలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్దేముల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి లాలప్ప మాట్లాడుతూ తన జన్మదినాన్ని ప్రత్యేకంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపిన గ్రామ పంచాయతీ సిబ్బంది, తోటి ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ డివై నర్సింహులు, ఉప సర్పంచ్ డివై ప్రసాద్, మండల ఎంపిఓ రతన్ సింగ్, పంచాయతీ కార్యదర్శులు నర్సింహా రెడ్డి, రమేష్, కంప్యూటర్ ఆపరేటర్లు శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం, జహీరోద్దీన్, కారోబార్ నర్సిరెడ్డి, బ్యాగరి శ్రీనివాస్, అంబుల అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్యకు చిరునామా
# "ది మాస్టర్ మైండ్స్ స్కూల్"

- **పెద్దేముల్ గ్రామంలో "ది మాస్టర్ మైండ్స్ స్కూల్" అడ్మిషన్ల పోస్టర్ విడుదల**
- **తల్లిదండ్రులు తమ పిల్లలను అడ్మిషన్లు చేయించాలి:డైరెక్టర్ ఉప్పరి మల్లేశం**

**పెద్దేముల్, జూన్ 10(ప్రజాక్షేత్రం):**

పిల్లల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తాండూరులోని ది మాస్టర్ మైండ్స్ స్కూల్‌లో అడ్మిషన్లు చేయించాలని ఆ సంస్థ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం కోరారు. బుధవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో స్థానిక నాయకులు, యువతతో ది మాస్టర్ మైండ్స్ స్కూల్ సిబ్బందితో కలిసి అడ్మిషన్ల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఉప్పరి మల్లేశం మాట్లాడుతూ... నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తమ పాఠశాల కట్టుబడి ఉందన్నారు.ఆధునిక బోధనా విధానాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, డిజిటల్ తరగతి గదులు, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం తమ పాఠశాల ప్రత్యేకతలని తెలిపారు.విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు కొనసాగుతున్నాయని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, స్థానిక నాయకులు, యువత, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు, పెద్దేముల్ గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



# మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై కాంగ్రెస్ ఆగ్రహం

- **ప్రజాస్వామ్య విలువలకు విఘాతం: లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్**

**బూర్గంపహాడ్ జూన్ 10(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, ఏఐసీసీ సభ్యురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ ఎన్నికల నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్ తీవ్రంగా ఖండించారు. బూర్గంపహాడ్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ తిరస్కరణ వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని, ఇది కేవలం సాంకేతిక లోపం పేరుతో తీసుకున్న నిర్ణయం కాదని ఆయన ఆరోపించారు. అఫిడవిట్‌లో కేసు ప్రస్తావన లేకపోవడాన్ని కారణంగా చూపి నామినేషన్‌ను తిరస్కరించారని, అయితే ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థికి సవరణ చేసుకునే అవకాశం కల్పించాల్సి ఉండగా ఉద్దేశపూర్వకంగానే ఆ అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతున్న నేపథ్యంలో వాటి ప్రభావాన్ని తట్టుకోలేక రాజకీయ ప్రత్యర్థులు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుతో ప్రజల విశ్వాసాన్ని పొందుతోందని, ఆ ప్రజాదరణను అడ్డుకునేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ సందర్భంగా బూర్గంపహాడ్ గ్రామ సర్పంచ్ మంద నాగరాజు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నపాటి సాంకేతిక కారణాలను చూపి నామినేషన్‌ను తిరస్కరించడం దురదృష్టకరమని, తెలంగాణ ప్రజల తరపున బలంగా మాట్లాడగల నాయకత్వాన్ని అడ్డుకునే ప్రయత్నాలు ప్రజలు సహించరని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ గుండె వెంకన్న మాట్లాడుతూ, నామినేషన్ తిరస్కరణ ఘటన ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రతి అభ్యర్థికి సమాన అవకాశాలు కల్పించాల్సిన సమయంలో సవరణకు అవకాశం ఇవ్వకుండా తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. రాజ్యసభలో తెలంగాణ తరపున బలమైన స్వరం వినిపించే నాయకురాలిగా మీనాక్షి నటరాజన్ ఎదుగుతుండటాన్ని కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని, అందుకే ఆమె నామినేషన్‌ను అడ్డుకునే ప్రయత్నాలు జరిగాయని భజన సతీష్ ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ఉండాల్సిన సమయంలో ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య వ్యవస్థపై అనుమానాలు కలిగిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ న్యాయపరమైన పోరాటం కొనసాగిస్తుందని, ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు హైకోర్టును ఆశ్రయించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు అన్ని రాజ్యాంగబద్ధ మార్గాల్లో పోరాడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎడమ కంటి సుధాకర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల హరిష్ యాదవ్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దునుకు రాము, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సింప్లి సాయి తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

- **దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్**

**మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి జూన్ 10(ప్రజాక్షేత్రం):**

నీట్ పేపర్ లీకేజీ, పెట్రోల్, డీజిల్ ధరల పెంపు, సిబిఎస్ఈ వైఫల్యం, రూపాయి పతనం లో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా మహబూబ్ నగర్ బస్ స్టాండ్ అంబేద్కర్ చౌరస్తా నుండి అశోక్ టాకీస్ చౌరస్తా వరకు ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ, ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ..పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ, అమాయక విద్యార్థుల ఆత్మహత్యలకు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ..బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు వంత పడుతూ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. రాహుల్ గాంధీ హెచ్చరించినట్లుగా ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత బిజెపి ప్రభుత్వం విడతలు, విడతలు గా నాలుగు సార్లు పెట్రోల్ డీజిల్ ధరలను పెంచిందని, తద్వారా పెట్రోల్ పై 7 రూపాయలు 50 పెంచిందని, గ్యాస్ ధరలను రెండుసార్లు పెంచి, సామాన్యుల నడ్డి విరుస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గతంలో ఓటు చోరీ, ప్రస్తుతం సీట్ చోరీకి పాల్పడిందన్నారు, మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ను తిరస్కరించడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. త్వరలో ఎస్ ఐ ఆర్ ప్రారంభం అవుతున్న సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ ర్యాలీలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, స్థానిక ఎమ్మెల్యే యెన్నం. శ్రీనివాస రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెదుల్లా కొత్వాల్, మేయర్ శ్రీమతి. మమత శ్రీనివాస్ ముదిరాజ్ డిప్యూటీ మేయర్ యం. సురేందర్ రెడ్డి మూఢ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఇతర ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మర్పల్లి మండల వ్యాప్తంగా కొన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ కమిటీలు పటిష్టంగా నిర్మిద్దాం..

- **మాదిగలు విద్యార్థులు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలు అందిపుచ్చుకోవాలి..**
- **ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోడిగంటి మల్లికార్జున్ మాదిగ..**

**మర్పల్లి జూన్ 10(ప్రజాక్షేత్రం):**

మర్పల్లి మండలం పంచలింగాలు గ్రామంలో మర్పల్లి మండల ఇంచార్జి (ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు) కోడిగంటి మల్లికార్జున్ మాదిగ ఆధ్వర్యంలో పంచాలింగాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. గ్రామ అధ్యక్షుడిగా సుభాన్ మాదిగ, ఉప అధ్యక్షులు భాస్కర్ మాదిగ, ప్రసన్న మాదిగ, ప్రధాన కార్యదర్శి దేవదానం మాదిగ, అధికార ప్రతినిధి భాగయ్య మాదిగ, కార్యదర్శిలు సుగుణ కుమార్ మాదిగ, సురేష్ మాదిగ, కోశాధికారి రజినీకాంత్ మాదిగ, గౌరవ సలహాదారులు వసంత మాదిగ, ప్రచార కార్యదర్శి సంతోష్ మాదిగ,కార్యవర్గ సభ్యులుగా అనంతి మాదిగ, ప్రభాకర్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, మచ్చేందర్ మాదిగ, లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోడిగంటి మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ మాదిగలు అన్ని రంగాల్లో రాణించాలి ఉన్నత స్థాయికి రావాలని అన్నారు. ముఖ్యంగా మాదిగ విద్యార్థులు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను అందిపుచ్చుకోవాలి. కోరారు, అట్లాగే జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా మర్పల్లి మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెలు నిర్మించి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు ఎమ్మార్పీఎస్ జెండా ప్రతి బిడ్డకు ఆత్మగౌరవాన్ని పెంచిందన్నారు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారధ్యంలో మాదిగలంతా ఏకమై మాదిగ జాతి ఎదుగుదలకు ముందుకు నడుద్దామన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు విజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మర్పల్లి మండల నాయకులు చిట్టి బాబు మాదిగ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.







# యువతలో ప్రతిభను వెలికితీయడానికే క్రీడల నిర్వహణ

- **పెద్దేముల్ లో 2 రోజుల పాటు పీపీఎల్ సీజన్-06 టౌర్నమెంట్ నిర్వహణ**
- **ది మాస్టర్ మైండ్స్ స్కూల్ తాండూరు సౌజన్యంతో పీపీఎల్-06 టౌర్నమెంట్ నిర్వహణ**
- **యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే ప్రధాన లక్ష్యం**
- **తాండూరు మున్సిపల్ 27వ వార్డు కౌన్సిలర్ -ఉప్పరి స్వరూప మల్లేశం**

**పెద్దేముల్, జూన్ 10(ప్రజాక్షేత్రం):**

గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి, యువతలో ఉన్న క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికే క్రికెట్ టౌర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,తాండూరు మున్సిపాలిటీ 27వ వార్డు కౌన్సిలర్,ది మాస్టర్ మైండ్స్ స్కూల్ తాండూరు డైరెక్టర్ ఉప్పరి స్వరూప మల్లేశం అన్నారు.బుధవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ది మాస్టర్ మైండ్స్ స్కూల్తాండూరు వారి సౌజన్యంతో,ఉప్పరి మల్లేశం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న పెద్దేముల్ ప్రీమియర్ లీగ్ (PPL) సీజన్06 క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక నాయకులు, స్కూల్ సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తాండూరు మున్సిపాలిటీ 27వ వార్డు కౌన్సిలర్,ది మాస్టర్ మైండ్స్ స్కూల్ తాండూరు డైరెక్టర్ ఉప్పరి స్వరూప మల్లేశం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు, వారి ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. యువత క్రీడల్లో రాణిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్లో విజేతగా నిలిచిన జట్టుకు రూ.5 వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీ, రన్నరప్ జట్టుకు రూ.3 వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మ్యాన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ బ్యాట్స్మన్, బెస్ట్ బౌలర్ అవార్డులను కూడా ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు ఎన్.ఎల్లా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు కే.శోభమ్మ, పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీణ్ కుమార్ గుప్తా, టీపీసీసీ రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ ఎండీ. రియాజ్, ఇందూరు సర్పంచ్ వెంకట్ ముదిరాజ్,పెద్దేముల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు డివై.నర్సింహులు, ఉప్పరి రవి తేజ, మోచి జగదీష్, చాకలి రాములు, ఫయాజ్, ది మాస్టర్ మైండ్స్ స్కూల్ సిబ్బంది, టౌర్నమెంట్ ప్రధాన ఆర్గనైజర్లు సి.పాండు,గౌస్,ఇతర ఆర్గనైజర్లు సిహెచ్ వెంకట్, పరియాద అరుణ్, డివై అంబి(హార్దిక్), ద్యావరి చందు, పరియాద ప్రవీణ్, ఆదర్శ్ రెడ్డి, డివై శ్రీకాంత్, గేల్ (నర్సింహులు), శంకర్ గౌడ్,అంబుల అశోక్, అంబుల అరుణ్, అల్లెంకల అఖిల్, నీరటి చిన్న,ముబీన్, తన్వీర్, భరత్, పులి శివ, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, క్రీడాకారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తికి గర్వకారణం

- **ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి అత్యున్నత రక్తదాత ప్రోత్సాహక పురస్కారం**
- **గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న ఎమ్మెల్యే**
- **మెగా రక్తదాన శిబిరం విజయానికి గుర్తింపుగా సత్కారం**

**వనపర్తి, జూన్ 10(ప్రజాక్షేత్రం):**

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి అత్యున్నత రక్తదాత ప్రోత్సాహక పురస్కారం లభించడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. స్వచ్ఛంద రక్తదానంపై సమాజంలో అవగాహన కల్పిస్తూ, యువతను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహించడంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ శిబిరంలో భారీ సంఖ్యలో రక్త యూనిట్లు సేకరించగా, అవి అత్యవసర పరిస్థితుల్లో ఉన్న అనేక మంది రోగులకు ప్రాణదానంగా మారాయి.

**యువతలో సేవాభావం పెంపొందించిన నాయకత్వం**


రక్తదాన ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి చూపిన చొరవకు సామాజిక వర్గాల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించే దిశగా చేపట్టిన కార్యక్రమాలు విశేష ఆదరణ పొందాయి. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చనే సందేశాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లడంలో ఎమ్మెల్యే కీలకపాత్ర పోషించినట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు.

**గవర్నర్ నుంచి ప్రత్యేక ఆహ్వానం**

ఈ నేపథ్యంలో గవర్నర్ చేతుల మీదుగా అత్యున్నత రక్తదాత ప్రోత్సాహక పురస్కారాన్ని అందుకోవాల్సిందిగా ఎమ్మెల్యే మేఘారెడ్డికి అధికారిక ఆహ్వానం అందింది. ఈ విషయం తెలిసిన వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

**రక్తదాతలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి రక్తదాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం చేసిన యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సేవాభావంతో ముందుకొచ్చిన ప్రతి ఒక్కరి సహకారంతోనే ఈ గుర్తింపు సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో కూడా రక్తదాన ఉద్యమాన్ని మరింత విస్తృతంగా కొనసాగిస్తూ, ప్రాణాలను కాపాడే సేవా కార్యక్రమాలకు కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.


THROUGH HUMANITY TO PEACE
Indian Red Cross Society
TELANGANA STATE BRANCH
(CONSTITUTED UNDER ACT XV OF 1920)
(Hqrs: LOK BHAVAN, Hyderabad)



# అక్రెడిటేషన్ కార్డు పేరుతో కాసుల వేట

**నిర్మల్ జిల్లా జూన్ 10(ప్రజాక్షేత్రం):**

అక్రెడిటేషన్ కార్డులు ఇప్పిస్తామంటూ కొందరు వ్యక్తులు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు కలెక్టర్ భవేష్ మిశ్రా ఈ కార్డులతో ఎవరైనా మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు. అక్రెడిటేషన్ కార్డుల పేరుతో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా హెచ్చరించారు. అక్రెడిటేషన్ కార్డులు ఇప్పిస్తామంటూ కొందరు వ్యక్తులు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే అక్రెడిటేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ జరుగుతుందని, కార్డుల పేరుతో ఎవరూ డబ్బులు చెల్లించవద్దని ఆయన సూచించారు. అక్రెడిటేషన్ కార్డులు ఇప్పిస్తామని చెప్పి ప్రజలను, జర్నలిస్టులను



మోసం చేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ఈ విధంగా డబ్బులు డిమాండ్ చేసినా లేదా మోసపూరిత చర్యలకు పాల్పడినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. అక్రెడిటేషన్ కార్డుల జారీ విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన విధివిధానాలను మాత్రమే అనుసరిస్తుందని, తప్పుడు ప్రచారాలను నమ్మి మోసపోవద్దని కలెక్టర్ భవేష్ మిశ్రా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# యూనిఫాం వెనుక ఉన్న మానవత్వం...

- **స్వీపర్ కు ఇల్లు నిర్మించి ఆదర్శంగా నిలిచిన పోలీస్ అధికారి...**
- **విధుల్లో కఠినం... మనసులో మానవత్వం...**
- **ప్రజల పోలీసుగా నిలుస్తున్న దేవరకద్ర ఎస్సై నాగన్న**

**మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి జూన్ 10(ప్రజాక్షేత్రం):**

దేవరకద్ర పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నాగన్న, "ఫ్రెండ్లీ పోలీసింగ్" అనే భావనకు జీవంత రూపంగా నిలుస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నారు. పోలీస్ అంటే కేవలం చట్టాన్ని అమలు చేసే అధికారి మాత్రమే కాకుండా, సమాజానికి అండగా నిలిచే బాధ్యత గల వ్యక్తి కూడా కావాలని ఆయన తన పనితీరుతో నిరూపిస్తున్నారు. విధుల్లో క్రమశిక్షణతో పాటు మానవత్వాన్ని కలగలిపి పనిచేస్తూ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. ప్రస్తుత కాలంలో యువత పక్కదారి పట్టే పరిస్థితులు పెరుగుతున్న నేపథ్యంలో, నాగన్న ముందుచూపుతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చట్టాలపై స్పష్టత కల్పిస్తూ, పోలీస్ వ్యవస్థ పనితీరును వివరించడంతో పాటు తప్పు మార్గాల్లోకి వెళ్తే ఎదురయ్యే పరిణామాలను ఉదాహరణలతో తెలియజేస్తున్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఎలా ఎదగాలి, లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలి అనే అంశాలపై మోటివేషన్ ఇస్తూ యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నారు. ఆయన మాటలు, సూచనలు ఎంతోమందికి దిశానిర్దేశం చేస్తూ మంచి పౌరులుగా తీర్చిదిద్దే దిశగా పనిచేస్తున్నాయి. అయితే నాగన్న సేవల్లో అత్యంత హృదయాన్ని హత్తుకునే విషయం

**పేదింటి వారికి ఆశ్రయం కల్పించిన ఘనత.**



గతంలో వనపర్తి జిల్లా పానగల్ మండలంలో ఎస్సైగా పనిచేసిన సమయంలో, అక్కడ పనిచేస్తున్న ఒక పేద స్వీపర్ కుటుంబం ఎదుర్కొంటున్న ఇబ్బందులను దగ్గరగా గమనించారు. రోజువారీ కష్టాలతో గడుపుతున్న ఆ కుటుంబానికి ఇల్లు అనే కల కూడా సాధ్యం కాకపోయిన సమయంలో, నాగన్న ముందుకు వచ్చి స్వయంగా ఇల్లు నిర్మించి ఇచ్చారు. ఇది కేవలం ఒక సహాయం మాత్రమే కాదు — ఆ కుటుంబానికి భద్రత, గౌరవం, నూతన జీవితం ఇచ్చిన మహత్తర చర్యగా నిలిచింది. ఒక పోలీస్ అధికారి తన అధికారాన్ని మానవత్వంతో మిళితం చేసి చేసిన ఈ సేవ స్థానికంగా విశేష ప్రశంసలు అందుకుంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేసినప్పటికీ, వాటిని ప్రచారం చేసుకోవాలనే ఆసక్తి లేకుండా నిశ్శబ్దంగా సహాయం చేయడం నాగన్న ప్రత్యేకత. ఈ రోజుల్లో చిన్న సహాయం చేసినా ప్రచారం చేసుకునే పరిస్థితుల్లో, ఆయన మాత్రం చేసిన సేవ బయటకు తెలియకుండా జాగ్రత్త పడుతూ "సేవే తన ధర్మం" అని ఆచరణలో చూపిస్తున్నారు. ప్రజల సమస్యలను సానుభూతితో విని పరిష్కరించే ఆయన తీరు, అందరితో స్నేహపూర్వకంగా మెలగడం వల్ల ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నారు. మొత్తానికి, విధుల్లో కఠినతతో పాటు హృదయంలో మానవత్వాన్ని నింపుకుని సమాజానికి అండగా నిలుస్తున్న ఎస్సై నాగన్న, నిజమైన అర్థంలో "ప్రజల పోలీస్"గా నిలుస్తూ పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరుస్తున్నారు.

# ఆదర్శ జెమాక్స్ కాలనీకి గ్రంథాలయ సంస్థ రీడింగ్ రూమ్

**సంగారెడ్డి జూన్ 10(ప్రజాక్షేత్రం):**

సంగారెడ్డి మున్సిపాల్టి అదర్శ జెమాక్స్ కాలినికి జిల్లా గ్రంథాలయ సంస్థ రీడింగ్ రూం మంజూరీ చేశారాని విశ్రాంత మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. రీడింగ్ రూం ఏర్పాటు వలన విద్యార్థులకు, యువతకు, విశ్రాంత ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలిపారు. రీడింగ్ రూమ్ వల్ల జ్ఞానం, ఆనందం, జ్ఞాపక శక్తి, ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ రీడింగ్ మంజూరీ చేసినందుకు అదర్శ జెమాక్స్ కాలనీ అధ్యక్షులు ఏసయ్య కాలనీ వాసులు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గొల్ల



అంజయ్య ప్రత్తేక ధన్యవాదాలు తెలిపారు.



## పేదరికాన్ని దాటి విద్యా శిఖరాల వైపు చిన్నారుల అడుగులు

**నిర్మల్ జిల్లా జూన్ 10(ప్రజాక్షేత్రం):**

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ (BAS) పథకం కింద ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాల కోసం బుధవారం నిర్మల్ కలెక్టరేట్‌లో లక్కీ డ్రా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులతో కలిసి లక్కీ డ్రా నిర్వహించి అర్హులైన విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అర్హుల జాబితాను సిద్ధం చేసి లక్కీ డ్రా ద్వారా విద్యార్థులను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా విద్యాభ్యాసం చేసే అవకాశాన్ని పొందనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. లక్కీ డ్రా ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించిన తల్లిదండ్రులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశంపై హర్షం వ్యక్తం చేశారు.

# రోడ్డు మీద ఒక్క నిర్లక్ష్యం... కుటుంబ జీవితానికే శాశ్వత విషాదం

- **హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగమే ప్రాణ రక్షణకు తొలి అడుగు**
- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
- **ఎస్పీ సునీత రెడ్డి పిలుపు**

**వనపర్తి, జూన్ 10(ప్రజాక్షేత్రం):**





రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ సంస్కృతి పెంపొందాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీతారెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా వనపర్తి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్-అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని కళ్యాణసాయి గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో భారీ అవగాహన సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీతారెడ్డి సంయుక్తంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ కౌన్సిలర్లు, ఆటో, లారీ, డీసీఎం డ్రైవర్లు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వైద్య విద్యార్థులు తదితరులు కలిపి సుమారు రెండు వేల మందికి పైగా పాల్గొన్నారు.

**కళ్లకు కట్టినట్లుగా ప్రమాదాల దృశ్యాలు**

దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదాల వీడియోలను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించగా సభికులు కదిలిపోయారు. పోలీస్ కళాబృందం, కలెక్టర్ సురక్ష కళాబృందం సంయుక్తంగా ప్రదర్శించిన నాటికలు ప్రేక్షకులను భావోద్వేగానికి గురి చేశాయి. కుటుంబానికి అండగా నిలిచే కుమారుడు ప్రమాదంలో మరణిస్తే ఎదురయ్యే దుస్థితి, మద్యం సేవించి డ్రైవింగ్ చేసి ప్రాణాలు కోల్పోయిన భర్త కారణంగా కుటుంబం పడే కష్టాలను హృదయానికి హత్తుకునేలా ప్రదర్శించారు.

**150 మందికి ఉచిత హెల్మెట్లు**

రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు వసంతి ఫౌండేషన్ అధినేత అజయ్‌రాయుడు సహకారంతో 150 మంది వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. అనంతరం రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించి, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.

**'గోల్డెన్ అవర్' ఎంతో కీలకం**

ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించే తొలి గంటను 'గోల్డెన్ అవర్'గా పరిగణిస్తారని, ఈ సమయంలో బాధితులకు తక్షణ వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ప్రమాద స్థలంలో ఉన్నవారు భయపడకుండా బాధితులకు సహాయం చేయాలని, అంబులెన్స్ చేరుకునే వరకు ప్రాథమిక చికిత్స అందించే దిశగా ముందుకు రావాలని సూచించారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసు శాఖ బాధ్యత కాదని, ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించినప్పుడే ప్రమాదాలు తగ్గుతాయని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు, డ్రైవర్లు గ్రామస్థాయిలో భద్రతా సందేశాన్ని తీసుకెళ్లాలని కోరారు.

**ద్విచక్ర వాహనదారులే ఎక్కువ బలి**

జిల్లా ఎస్పీ సునీతారెడ్డి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నమోదవుతున్న రోడ్డు ప్రమాద మరణాల్లో దాదాపు 50 శాతం ద్విచక్ర వాహనదారులేనని ఆందోళన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించడం చిన్న చర్యలా కనిపించినా ప్రాణాలను రక్షించే అతిపెద్ద భద్రతా సాధనమని చెప్పారు. కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి డ్రైవింగ్, అతివేగం, మొబైల్ ఫోన్ వినియోగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగానే అధికశాతం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల ప్రమాదాల్లో 18 నుంచి 40 ఏళ్ల మధ్య యువతే ఎక్కువగా ప్రాణాలు కోల్పోతుండటం బాధాకరమన్నారు. దేశ భవిష్యత్తైన యువతను రక్షించుకోవడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. దీర్ఘదూర ప్రయాణాల్లో తగిన విశ్రాంతి తీసుకోవాలని, రాత్రివేళల్లో అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. డ్రైవర్లు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజేష్ మీనా, డీఎంహెచ్‌వో సాయినాథ్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, డీఎస్పీ గిరిబాబు, సీఐలు సుగంధరత్నం, రాంబాబు, శివకుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్‌గౌడ్, కౌన్సిలర్లు, ఎస్సైలు, ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు, డ్రైవర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామ సభ లో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెరగాలి..: రాష్ట్ర అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్

**తూప్రాన్ జూన్ 10 (ప్రజాక్షేత్రం)**



మెదక్ జిల్లా మాసాయి పేట్ మండల కేంద్రంలో గ్రామ సభ లో పాల్గొన్న రాష్ట్రా అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్ సభలో డిజి మాట్లాడుతు..యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, రోడ్డు ప్రమాదాల నివారణకు అందరి బాధ్యత కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మెదక్ జిల్లా మసాయి పేట్ మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు, విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు సభలో డీజీ మాట్లాడుతూ, గంజాయి లాంటి వ్యసనాలు వ్యక్తిగత జీవితాలతో పాటు కుటుంబాలను నాశనం చేస్తాయని, యువత చదువు, క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల లో ఉపాధ్యాయులు విద్యార్థుల కు భద్రత పై అవగాహనా కలిపించాలని ఇంట్లో నుండి వెళ్ళేటప్పుడు పిల్లలు గుర్తు చేసి హెల్మెట్ ధరించే విధంగా కారు ఉంటే సిట్ బెల్ట్ పెట్టుకునే విధంగా చూస్తారని అలాగే 'అరైవ్ అలైవ్' కుటుంబాల్లో రోడ్డు భద్రత పై అవగాహన కల్పించడంలో మహిళలు కీలక పాత్ర పోషించాలని కోరారు. ఎస్పీ డివి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... మెదక్ జిల్లా లో గత సంవత్సరము 350 మంది చనిపోతే ప్రమాదంలోనే 300 మంది చనిపోయారని మాడర్ లో పది మంది చనిపోయారు ఎక్కువ మంది ద్విచక్ర వాహనం తో ప్రమాదలలో చనిపోయారు ఆయన అన్నారు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం మద్యం సేవించి హెల్మెట్ ధరించకపోవడం తో మృతి చేందుతున్నారుఅని ఆయన తెలిపారు ద్విచక్ర వాహానాదరులకు హెల్మెట్ లు పంపిన చేశారు సర్పంచ్ కృష్ణ రెడ్డి డిజి కి మసాయి పేట్ లో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలనీ వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ సర్పంచ్ కృష్ణ రెడ్డి పోలీస్ సిఐ లు ఎసై లు వైద్య అధికారులు పాల్గొన్నారు ..

# బండారు కృష్ణయ్య మృతితో వనపర్తిలో విషాద ఛాయలు

- **నివాళులర్పించిన డాక్టరు జిల్లెల చిన్నారెడ్డి**
- **మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి, జూన్ 10(ప్రజాక్షేత్రం):**



వనపర్తి జిల్లా కేంద్రంలోని 24వ వార్డు బండారు నగర్‌కు చెందిన మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు, వనపర్తి జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బండారు కృష్ణయ్య మంగళవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. స్వల్ప అనారోగ్యంతో ఉన్నా ఆయన మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రజాసేవలో ముందుండే ఆయన మృతి వార్త తెలిసి రాజకీయ, సామాజిక వర్గాలు దిగ్భ్రాంతికి గురయ్యాయి. బుధవారం ఆయన నివాసం వద్ద విషాద వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు.

**చిన్నారెడ్డి దిగ్భ్రాంతి**

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టరు జిల్లెల చిన్నారెడ్డి బండారు కృష్ణయ్య మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ను సమాధి చేసే స్థలం వద్దకు చేరుకుని పార్థివ దేహానికి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.."బండారు కృష్ణయ్య మరణం కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా తీరని లోటు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, సామాజిక సేవలకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయం" అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. చిన్నారెడ్డి వెంట వనపర్తి సింగిల్ విండో అధ్యక్షులు సహదేవుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి నిరంజన్ బాబా, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నారాయణ, సీనియర్ నాయకులు మన్యం యాదవ్, సిరివాటి సురేష్ తదితరులు పాల్గొని బండారు కృష్ణయ్యకు నివాళులర్పించారు.

**ఘనంగా నివాళులర్పించిన నిరంజన్ రెడ్డి**

బండారు కృష్ణయ్య మృతి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కూడా బుధవారం ఆయన నివాసానికి చేరుకుని పార్తివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

"బండారు కృష్ణయ్య ప్రజలతో మమేకమై పనిచేసిన మంచి మనిషి. సామాజిక సేవలో ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఆయన మరణం బాధాకరం" అని పేర్కొన్నారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి వెంట నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరుమల్, బండారు కృష్ణ, డానియల్, చిట్యాల రాము, రాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మున్నూరు కాపు సంఘం నాయకులు**

బండారు కృష్ణయ్యకు నివాళులర్పించిన వారిలో రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నాయకులు, ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు, వనపర్తి జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు బండారు విజయలక్ష్మి, పెద్దమారు ధనలక్ష్మి, వనపర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ రమేష్ గౌడ్, వాకిటి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

**కన్నీటి వీడ్కోలు**

మృతదేహాన్ని చివరిసారిగా చూసేందుకు స్థానికులు, బంధువులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## చివరి దశలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు....

- **రైతులకు 725.13 కోట్ల చెల్లింపులు పూర్తి.....**
- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ జూన్ 10 (ప్రజాక్షేత్రం)**



జిల్లాలో ధాన్యం కొనుగోలు చివరి దశలో ఉందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. బుధవారం ఓ ప్రకటన లో ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే వరకు 88,672 మంది రైతుల నుంచి 3,89,364.120 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి,68,413 మంది రైతుల బ్యాంకు ఖాతాలో 725.13 కోట్ల రూపాయలు చెల్లింపులు జరిపామన్నారు. ఇప్పటి వరకూ 332 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేశామన్నారు. రైతులు అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.



## మోదీ 12 ఏళ్ల స్వర్ణయుగపాలనకు దేగాం గ్రామంలో ప్రత్యేకపూజలు

**నిర్మల్ జిల్లా జూన్ 10(ప్రజాక్షేత్రం):**

ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి నేటికి పన్నెండేళ్ళు సేవ, సుశాసనం, సంకల్పానికి ప్రతీకగా నిలిచిన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, ఆత్మనిర్భరత దిశగా అపూర్వ ప్రగతిని సాధించింది. గత 12 ఏళ్లలో దేశ భద్రత నుంచి మౌలిక వసతుల వరకు, పేదల సంక్షేమం నుంచి ప్రపంచ వేదికపై భారత ప్రతిష్ఠ వరకు ప్రతి రంగంలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి, వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనకు బలమైన పునాదులు వేశారు. సనాతన భారతీయ విలువలను పరిరక్షిస్తూ, నవ భారత నిర్మాణాన్ని వేగవంతం చేస్తూ, ప్రపంచానికి మార్గదర్శకంగా భారత్‌ను నిలబెడుతున్న ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ దేశ ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా, అయన జీవితాన్ని దేశ ప్రజల కోసం అంకితం చేసి, అభివృద్ధి చేస్తున్న నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో, ఉండాలని కోరుకుంటూ, ప్రియతమ నాయకులు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మరియు జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ సూచనల మేరకు బుధవారం దేగాం గ్రామంలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు పుష్కలంగా పండాలని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సీరం సుష్మా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకాష్, కిష్టయ్య, లింగం, నరేష్,బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలగర్భంలో కలిసిపోతున్న కళను కాపాడుతున్న కళాభిమానులు

**నిర్మల్ జిల్లా జూన్ 10(ప్రజాక్షేత్రం):**

అంతరించిపోతున్న జానపద కళకు జీవం పోస్తున్న నర్సాపూర్ (జి) తిమ్మాపూర్ గ్రామ కళాకారులు ఆధునిక సాంకేతికత, వినోద సాధనాల ప్రభావంతో కనుమరుగవుతున్న జానపద కళారూపాలను కాపాడేందుకు తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కళాకారులు విశేష కృషి చేస్తున్నారు. గ్రామానికి చెందిన కళాకారులు నల్ల పోచమ్మ జీవిత ప్రదర్శనను గత 23 సంవత్సరాలుగా నిరంతరంగా ప్రదర్శిస్తూ ఆ కళా సంప్రదాయాన్ని సజీవంగా నిలుపుతున్నారు. ఒకప్పుడు టెలివిజన్లు, మొబైల్ ఫోన్లు లేని కాలంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు జానపద కళారూపాలే ప్రధాన వినోద సాధనాలుగా ఉండేవి. అలాంటి కళల ద్వారా ప్రజలకు వినోదంతో పాటు సామాజిక, సాంస్కృతిక విలువలు కూడా చేరవేసేవారు. అయితే కాలానుగుణంగా ఈ కళారూపాలు కనుమరుగవుతున్న నేపథ్యంలో తిమ్మాపూర్ కళాకారులు తమ అంకితభావంతో ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. నల్ల పోచమ్మ జీవిత చరిత్రను ప్రతిబింబించే ఈ ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని నేటి తరానికి పరిచయం చేస్తున్నాయి. తరతరాలుగా వస్తున్న ఈ కళను భవిష్యత్ తరాలకు అందించాలనే లక్ష్యంతో కళాకారులు విశేష శ్రమ చేస్తున్నారు. జానపద కళలను సంరక్షిస్తున్న ఇటువంటి కళాకారులను ప్రభుత్వం, సాంస్కృతిక సంస్థలు ప్రోత్సహించి తగిన గుర్తింపు ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.







# గ్రామ సభలతో గ్రామాల అభివృద్ధి

- రోడ్డు ప్రమాదంలో ఏ ఒక్కరు ప్రణాలు కొల్పోకుండా అధికారులు సంకల్పంతో పని చేయాలి.
- జిల్లా కలక్టర్ ప్రతిమా సింగ్
- అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్లనే రోడ్డు ప్రమాదాలు.
- ప్రయాణంలో సురక్షితంగా గమ్యం చేరడం కోసం అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత ఉద్యమం
- రోడ్లపై పరిస్థితులను గమనిస్తూ ముందుకు సాగాలి
- ఎక్కువ మంది హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వల్లనే రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు.
- రోడ్డు ప్రయాణంలో అవగాహన, చైతన్యం, మార్పు రావాలి.
- అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన

**తూప్రాన్ జూన్ 10 (ప్రజాక్షేత్రం )**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు మాసాయిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రామ సభలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత, పరిసరాల పరిశుభ్రత , అవగాహన కార్యక్రమం నిర్వహించి పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులు, పౌరులు లతో కలిసి అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత ర్యాలీ నిర్వహించడం జరిగినది, అనంతరం పౌరులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది.

పరిసరాల పరిశుభ్రత, అరైవ్ అలైవ్ ఈ అవగాహన ర్యాలీ, అవగాహన సదస్సుకు జిల్లా కలక్టర్ ప్రతిమా సింగ్,అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్,ఎస్పీ శ్రీనివాస్ రావు హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. పౌరులతో కలసి ర్యాలీ నందు పాల్గొన్నారు.

కలక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ .. ప్రజల భాగస్వామ్యం తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని *గ్రామసభలతో ప్రజా సమస్యల పరిష్కారం పచ్చదనం, పారిశుధ్యంపై దృష్టి సారించాలి తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ పక్కాగా జరగాలని.. బహిరంగ ప్రదేశాల్లో అస్సలు చెత్త వేయకూడదని, తగుల బెట్టకూడదన్నారు

పర్యావరణ పరిరక్షణ లో భాగం గా చెత్త విభజన, పరిసరాల పరిశుభ్రత మీద ప్రజలకి అధికారులు అవగాహన కల్పించాలన్నారు వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యమివ్వాలని...పైపులైన్లకు మరమ్మత్తులు, నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు.

జిల్లా అభివృద్ధి, జిల్లా రక్షణ , పౌరుల రక్షణ ముఖ్యమైనది, పౌరుల భద్రత రక్షణలో పోలీసు శాఖ అనుక్షణం పని చేస్తుంది అని కలెక్టర్ తెలిపరూ. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అనేక రకాల అవగాహన కార్యక్రమాలు, గ్రామ సభలు నిర్వహిస్తున్నాం ప్రజలను చైతన్య పరుస్తున్నాం అన్నారు.

అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్ మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. రోడ్డు ప్రమాదాల నివారణలో, రోడ్డు ప్రమాద మరణాలు సంభవించకుండా అధికా



రులు సంకల్పంతో పని చేయాలి పోలీస్, రోడ్డు ట్రాన్స్పోర్ట్, ఆర్టీసీ, ఇతర శాఖలు సమన్వయం తో పని చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాద క్షతగాత్రులను కాపాడి సహాయసహకారాలు అందిస్తే రహవీర్ గా గుర్తింపు వస్తుంది అన్నారు, రహదారి భద్రత ప్రతి ఒక్కరి భద్రత అన్నారు.

అనంతరం జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రోడ్డు భద్రత అంటే రోడ్డు పై ప్రయాణం చేసేసమాజంలో ప్రజలు, వాహనదారులు సురక్షితంగా గమ్యం చేరడం. ప్రతి సంవత్సరంకాలంలో తెలంగాణ వ్యాప్తంగా 7500 కు పైగా ప్రాణాలు కోల్పోతున్నారు అన్నారు, మన జిల్లాలో సగటున సంవత్సరానికి 250 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు. అధిక ప్రమాదాలు నిర్లక్ష్యం, అజాగ్రత్త వల్లనే సంభవిస్తున్నాయి, తప్పుడు మార్గంలో వాహనాలు నడపడం, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, మద్యం మత్తులో వాహనాలు నడపడం, పిల్లలు వాహనాలు నడపడం, రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపడం, అతివేగంగా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి వీటిని నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరు జాగ్రతగా అవగాహనలో వాహనాలు నడపాలి, రోడ్లపై ప్రయాణ సమాజంలో చైతన్యం మార్పు రావాలి అన్నారు. పోలీసు శాఖ అనుక్షణం అవగాహన కల్పిస్తూ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహిస్తున్నది అన్నారు. డ్రైవింగ్ చేయాలాంటే, అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలి అన్నారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ఎక్కువ మంది హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోక పోవడం వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోయారు అని గంకాలు చెప్తున్నాయి అన్నారు. విద్యా సంస్థలు ప్రారంభం అవుతున్నాయి విద్యార్థులను బస్సులు, ఇతర వాహనాలు కండిషన్ లేకుంటే సీజ్ చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు., రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. పోలీసు కళాబృందం వారు పాటలతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య,రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి ,తూప్రాన్ ఆర్డీవో బావయ్య పాల్గొన్నారు.



# 45 వాహనాలు తాత్కాలిక సీజ్....

- ప్రజల్లో భద్రతా భావం పెంపొందించడం పోలీస్ లక్ష్యం...
- అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

**మెదక్ జూన్ 10 (ప్రజాక్షేత్రం)**

ప్రజల్లో భద్రతా భావం పెంపొందించడం, నేరాల నియంత్రణ లక్ష్యంగా మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 70 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీల సందర్భంగా సరైన పత్రాలు లేని 45 వాహనాలను తాత్కాలికంగా సీజ్ చేశారు. సంబంధిత వాహన యజమానులు అవసరమైన పత్రాలు సమర్పించి తమ వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన, ప్రజల రక్షణ, భద్రతాభావం కల్పించడంలో భాగంగానే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాంతాల్లో కొత్త వ్యక్తులు లేదా నేరచరిత్ర కలిగిన వ్యక్తులు ఆశ్రయం పొందుతున్నారా అనే విషయాలను గుర్తించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అద్దెకు ఇల్లు తీసుకోవడానికి వస్తే వారి పూర్తి వివరాలు సేకరించడంతో పాటు ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారనే నమ్మకాన్ని పెంపొందించడం, ప్రజాపోలీసు సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమం లో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ లు మహేష్, రాజశేఖర్ రెడ్డి, జర్జ్, ఎసై లు, సిబ్బంది పాల్గొన్నారు





# రెండేళ్ల లో తట్టేడు మట్టిపోయాని కాంగ్రెస్. అభివృద్ధి ని అడ్డుకోవడం సిగ్గుచేటు.. వంటేరు ప్రతాప్ రెడ్డి

- పోలీసులకు పిర్యాదు వాహనాలు సిజ్ చేయించిన కాంగ్రెస్ నాయకులు
- వెంటనే వాహనాలు విడుదల చేయాలి.లేకుంటే 15 న రోడ్లు దిగ్బంధం చేస్తాం

**తూప్రాన్ జూన్ 10 (ప్రజాక్షేత్రం )**

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలో రాష్ట్రా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభలో ప్రజల పిర్యాదు లో రోడ్లు బాగుచేయాలనీ అందించిన దరఖాస్తులను 6వ వార్డులో వర్షాకాలం వస్తే కష్టం అయితాడని ఎన్నికల లో ఇచ్చిన హామీ ప్రకారం మట్టి పోయిస్తుంటే అభివృద్ధి ని ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు పోలీసులకు పిర్యాదు చేసి వాహనాల పై కేసు లు చేయించారని గజ్వేల్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి బుధవారం మీడియా సమావేశం లో మండిపడ్డారు... ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి రెండేళ్లు అయిన తట్టేడు మట్టిపోయలేదని 6వ వార్డులో గెలిచిన కొక్కొండ సమత కాశిరెడ్డి కౌన్సిలర్ తన స్వంత డబ్బుల తో కాలనీ అభివృద్ధి చేస్తే జిర్ణించుకొని కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటున్నారని ఆయన దుయబట్టారు.. మున్సిపల్ ఎన్నికల ముందు లక్షల రూపాయలు శాంక్షన్ అయ్యాయి అని కాంగ్రెస్ నాయకులు కొబ్బరి కాయ లు కొట్టారు నిధులు ఏమైంట్లు ఆ కొబ్బరికాయ లు దొంగ కొబ్బరికాయల నిధులు శాంక్షన్ అయినాయ కాంగ్రెస్ నాయకులు చెప్పాలని వంటేరు డిమాండ్ చేశారు మట్టి టాక్టర్లు వదిలి పెట్టాలని లేకుంటే ఈ నెల 15 న 44 వ జాతీయ రహదారి పై కూర్చొని దిగ్బంధం చేస్తామని వంటేరు ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు.. ఈ కార్యక్రమం లో కౌన్సలర్ లు చెలిమల రాములు. కాశిరెడ్డి. రఘుపతి. బి ఆర్ ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి ఇస్లాంపూర్ మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి చక్రవర్తి హైమద్ బుక్క విజయ్ కుమార్ గుప్త రమేష్ ముదిరాజ్ సంతోష్ రెడ్డి సతీష్ చారి సంతోష్ రెడ్డి యావపూర్ మాజీ ఎంపీటీసీ సామల అశోక్ రావి తదితరులు పాల్గొన్నారు



# ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం....

**మెదక్ జూన్ 10 (ప్రజాక్షేత్రం)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం మెదక్ పట్టణంలోని 14, 15 వార్డులలో వార్డు సభల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చేపట్టుచున్న వివిధ కార్యక్రమాలు వ్యర్థ పదార్థాల నిర్వహణ, ఇంటి వద్ద వివిధ ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు వంటి పలు అంశాలపై మున్సిపల్ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రజలు వార్డులలో గల వివిధ సమస్యల గురించి తెలపడంతో సమస్యల పరిష్కారం విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై నవీన్, కౌన్సిలర్ దొంతి లక్ష్మీ ముత్యం గౌడ్, సంబంధిత వార్డుల వార్డు అధికారులు, మున్సిపల్ ఇతర సిబ్బంది, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.







# నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా కంఠరెడ్డి జన్మదిన వేడుకలు..

- అభిమానుల, కార్యకర్తల రక్తదానం.....

**మెదక్ జూన్ 10 (ప్రజాక్షేత్రం)**

మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కంఠరెడ్డి తిరుపతి రెడ్డి 58వ జన్మదిన వేడుకలు మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు.

అనంతరం మెదక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి ఏడుపాయల వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని కంఠరెడ్డి.తిరుపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తదుపరి కుటుంబ సభ్యులతో కలిసి ఏడుపాయల దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించిన కంఠరెడ్డి తిరుపతి రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు.అనంతరం జరిగిన జన్మదిన వేడుకల్లో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా కంఠరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా ప్రతిపక్షంలో ఉంటూ ఎలాంటి హోదా, పదవి లేకుండానే ప్రజల కోసం పనిచేస్తున్నానని తెలిపారు. ప్రజల ప్రేమాభిమానాలు, కార్యకర్తల అండదండలు తనకు ఎంతో బలాన్నిస్తున్నాయని పేర్కొన్నారు.

అలాగే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీర్ ఆశీస్సులు తనకు ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని ,కెసిఆర్ ను మరోసారి ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజాక్షేత్రంలో నిరంతరం పనిచేస్తానని అన్నారు.

అమ్మవారి సాక్షిగా చెబుతున్నానని, కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసే వరకు మెదక్ నియోజకవర్గాన్ని విడిచిపెట్టనని కంఠరెడ్డి తిరుపతి రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాసేవే తన లక్ష్యమని, ప్రజల కోసం తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.





ప్రజాక్షేత్రం
తెలుగు దినపత్రిక
11.06.2026
గురువారం | హైదరాబాద్

# ట్రోలింగ్ వచ్చినప్పటికీ తగ్గని జాన్వీ క్రేజ్..



బాలీవుడ్ యంగ్ హీరోయిన్ జాన్వీ కపూర్ ఇటీవల గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన 'పెద్ది' మూవీలో నటించింది. ఇక ఈ సినిమా జూన్ 4న విడుదలై బాక్సాఫీసు వద్ద పలు రికార్డులు బ్రేక్ చేస్తోంది. కానీ జాన్వీ కపూర్ పాత్రపై మాత్రం దారుణమైన ట్రోలింగ్ జరుగుతోంది. ఆమెను ఇందులో ఓ గ్లామర్ బొమ్మగా మాత్రమే చూపించారని విమర్శలు వస్తున్నాయి. దీంతో ఈ విషయం తెలుసుకున్న బుచ్చిబాబు సనా ఇప్పటికే క్షమాపణలు చెప్పి ఆ సీన్లను తొలగించిన విషయం తెలిసిందే. 'పెద్ది' బ్లాక్ బస్టర్ హిట్‌గా దూసుకుపోతూ.. ఇప్పటికే రూ.300 కోట్లకు పైగా కలెక్షన్లు రాబడుతోంది. ఇక జాన్వీ కపూర్ ట్రోలింగ్‌పై ఇప్పటికే హీరోయిన్లు, సినీ స్టార్స్ స్పందించి ఆమెకు మద్దతుగా నిలిచారు. ఇక జాన్వీ తెలుగు ఇండస్ట్రీని వీడే సమయం ఆసన్నమైందని కూడా నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా, జాన్వీ కపూర్ ఓ బంపర్ ఆఫర్ దక్కించుకున్నట్లు టాక్. ట్రోలింగ్ వచ్చినప్పటికీ అమ్మడు హార్రర్ మూవీలో నటించజేసేందుకు మేకర్స్ ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. కల్ట్ క్లాసిక్ హారర్ ఫాంటసీ చిత్రంగా గుర్తింపు పొందిన 'తుంబాడ్' దర్శకుడు రాహి అనిల్ బర్వే ఈ సినిమాను తెరకెక్కించనున్నారట. ఈ చిత్రంతో ప్రేక్షకులకు కొత్త అనుభూతి అందించేలా ఉండబోతోందని టాక్. ఈ ప్రాజెక్ట్‌కు మద్దతుగా ప్రముఖ నిర్మాణ సంస్థ జీయో స్టూడియోస్ నిలవడంతో సినిమాపై హైప్ క్రియేట్ అవుతోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌పై జాన్వీ కపూర్ కూడా ప్రత్యేక ఆసక్తి చూపుతున్నట్లు టాక్. కేవలం నటించడం మాత్రమే కాకుండా పాత్ర కోసం పూర్తిస్థాయి సన్నాహాలు చేయాలని కూడా ఆమె నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందుకోసం ప్రత్యేకమైన ట్రైనింగ్ కూడా తీసుకోవాలనుకుంటుందట.

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ గత ఏడాది 'మ్యాక్స్' సినిమాతో ప్రేక్షకులను అలరించారు. కానీ హిట్ అందుకోలేకపోయారు. ప్రస్తుతం భారీ బడ్జెట్ సైన్స్ ఫిక్షన్ 'బిల్లా రంగా బాషా' చిత్రంలో నటిస్తున్నారు. ఈ మూవీకి 'విక్రాంత్ రోణ' ఫేమ్ అనూప్ భండారి దర్శకత్వం వహించనున్నారు. ఈ హిట్ కాంబోలో మరో మూవీ రాబోతుండటంతో 'బిల్లా రంగా భాషా'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం 2209వ సంవత్సరంనేపథ్యంలో సాగే ఒక సైన్స్ ఫిక్షన్, యాక్షన్, అడ్వెంచర్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఇందులో కిచ్చా సుదీప్ సరసన రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు టాక్. ఈ సినిమా కన్నడతో పాటు తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల కాబోతోంది. 'హనుమాన్' ఫేమ్ నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. కిచ్చా సుదీప్ సొంత బ్యానర్ సుప్రి యాన్వి పిక్చర్స్ స్టూడియో కూడా ఈ నిర్మాణంలో భాగస్వామిగా ఉంది. ఇదిలా ఉంటే.. కిచ్చా సుదీప్ 'బిల్లా రంగా భాషా'తో పాటు మరో నాలుగు సినిమాలు చేస్తున్నట్లు గత కొద్ది కాలంగా పలు పుకార్లు షికారు చేస్తున్నాయి. అందుకే కాస్త గ్యాప్ తీసుకున్నారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు నెట్టింట పలు పోస్టులు పెడుతున్నారు. ఈనేపథ్యంలో.. తాజాగా, ఈ విషయంపై కిచ్చా సుదీప్ ట్విట్టర్ ద్వారా రియాక్ట్ అయ్యారు. తన కెరీర్ పట్ల గానీ, అభిమానుల ప్రేమ పట్ల గానీ తాను ఎప్పుడూ అశ్రద్ధగా లేనని స్పష్టం చేస్తూనే, రాబోయే సినిమాలపై క్రేజీ అప్‌డేట్స్ ఇచ్చారు. "మీ అందరి మాటలు వింటున్నాను. సినిమాలకు దూరంగా ఉండి వేరే పనుల్లో బిజీగా ఉన్నానంటే.. దానికి కారణం మీ ప్రేమను గానీ, ఈ అద్భుతమైన కెరీర్‌ను గానీ తక్కువగా చూడటం కాదు. నాకు కథలు చెప్పడం, చిత్రాల ద్వారా మిమ్మల్ని అలరించడం కంటే ఇష్టమైన పని మరొకటి లేదు. నన్ను మళ్లీ సినిమాల్లో చూడాలని మీరు చేస్తున్న ఈ వేక్ అప్ ప్రయత్నం నిజంగా చాలా బాగుంది. నా పని పట్ల మీకున్న ప్రేమకు ఇది నిదర్శనం.. అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అంటూ ఎమోషనల్ అయ్యారు. తాను సినిమాలకు విరామం ఇవ్వడానికి గల కారణాన్ని కూడా ఈ సందర్భంగా వెల్లడించారు. "కొన్నిసార్లు మన చుట్టూ ఉన్న మనుషులకు, కొన్ని పరిస్థితులకు మన అవసర, మద్దతు చాలా అవసరం అవుతాయి. అందుకే ఈ చిన్న బ్రేక్ తీసుకున్నాను. కానీ ఈ విరామంలో కూడా నేను ఖాళీగా లేను.. ఒక బాధ్యతాయుతమైన పనిలోనే ఉన్నాను" అని వివరించారు. అంతేకాకుండా అభిమానులను ఖుషీ చేసే వార్తను ప్రకటిస్తూ.. జూన్ 26వ తేదీ నుంచి 'బిల్లా రంగా భాషా' అనే చిత్రంతో మళ్లీ షూటింగ్ సెట్స్‌లో అడుగుపెట్టబోతున్నట్లు ప్రకటించారు. అక్కడి నుండి ఇక ఏమాత్రం గ్యాప్ లేకుండా వరుసగా సినిమాలు చేస్తానని ప్రామిస్ చేశారు. ఇప్పటికే 4 స్క్రిప్ట్‌లను లాక్ చేశానని, వాటన్నింటినీ వీలైనంత త్వరగా పట్టాలెక్కించడానికి ఎంతో ఉత్సాహంగా ఉన్నానని చెప్పుకొచ్చారు. ఈ ప్రకటనతో సుదీప్ అభిమానులు పండగ చేసుకుంటున్నారు.




## ఆ ప్రాజెక్ట్స్ ప్రారంభించడానికి ఉత్సాహంగా ఉన్నాను..



# 'ఆల్ఫా' టీజర్‌పై షారుఖ్ ఖాన్ ప్రశంసలు.. ఆలియాను సిగ్మా గర్ల్ అంటూ పోస్ట్

యష్‌రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్ నుంచి వస్తున్న 7వ ప్రాజెక్ట్ 'ఆల్ఫా'. హై వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా శివ రావల్ తెరకెక్కిస్తుండగా.. ఇందులో ఆలియా భట్, శార్వరి వాఘ్, బాబీ డియోల్, అనిల్ కపూర్ ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన టీజర్ విడుదలై నెటిజన్లతో పాటు స్టార్ హీరోల ప్రశంసలు దక్కించుకుంటూ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. తాజాగా, 'ఆల్ఫా' టీజర్‌పై బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్ ఖాన్ ప్రశంసలు కురిపిస్తూ.. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ పోస్ట్ పెట్టారు. ఈ సినిమాలో లీడ్ రోల్ చేస్తున్న అలియా భట్ యాక్షన్‌పై షారుఖ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "వెల్ డన్ అలియా.. కొన్ని ఏళ్లుగా నీ నటనతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టావు , ఇప్పుడేమో విలన్ల ఎముకలు విరుస్తున్నావు . రోజురోజుకూ నీ టాలెంట్ పెరుగుతూనే ఉంది. ఈ 'ఆల్ఫా' సినిమా అందరి మనసులు గెలవాలని కోరుకుంటున్నాను. అలాగే సీక్వెల్ కోసం కొందరు విలన్లనైనా ప్రాణాలతో వదిలేయ్.. గో గెట్ దెమ్ సిగ్మా గర్ల్!" అంటూ అలియాను సరదాగా అభినందించారుటీజర్‌లో మెంటర్‌గా, విలన్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించిన బాబీ డియోల్‌ను షారుఖ్ ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. "లార్డ్ బాబీ.. నువ్వు విలన్‌గా బ్యాడ్‌గా ఉన్నప్పుడే చాలా బాగుంటావు. నీకు నా పెద్ద హగ్" అని రాసుకొచ్చారు. చివర్లో ఈ చిత్ర దర్శకుడు శివ్ రావైల్‌తో పాటు 'ఆల్ఫా' టీమ్ మొత్తానికి షారుఖ్ ఖాన్ తన బెస్ట్ విషెస్ తెలియజేశారు. షారుఖ్ చేసిన ఈ పోస్ట్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. కాగా.. 'ఆల్ఫా' చిత్రం జూన్ 3న థియేటర్స్‌లోకి రాబోతోంది.






## డబ్బు కోసం నేను సినిమాలు చేయడం లేదు..

కోలీవుడ్ యంగ్ బ్యూటీ దుషారా విజయన్ ప్రస్తుతం మకుటం, జిడిఎన్ సినిమాలతో ఫుల్ బిజీగా అయిపోయింది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ రెండు చిత్రాలు త్వరలోనే విడుదల కాబోతున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న దుషారా సినిమా ఇండస్ట్రీలో టాలెంట్ ప్రాధాన్యత, పారితోషికం గురించి చాలా ఓపెన్‌గా మాట్లాడారు. "నేను నా కెరీర్‌ను మోడలింగ్‌తో ప్రారంభించాను. మోడలింగ్‌లో కేవలం గ్లామర్‌గా కనిపించడమే ముఖ్యం, అక్కడ నటీనటులను ఒక వస్తువులా చూసే ప్రమాదం ఉంది. కానీ సినిమాలో మాత్రం టాలెంట్‌కే మొదటి స్థానం దక్కుతుంది. కొందరు స్టార్ హీరోలు కేవలం పాన్-ఇండియా క్రేజ్ ఉండి, ఒక నిర్దిష్టమైన లుక్ ఉన్న గ్లామరస్ హీరోయిన్లతోనే పని చేయడానికి ఇష్టపడతారు. కానీ నా విషయానికి వస్తే, దర్శకులు నా టాలెంట్‌ను చూసే నన్ను సంప్రదిస్తున్నారు. అందుకే నా కెరీర్ పరంగా నేను చాలా సంతృప్తిగా ఉన్నాను" అని దుషారా తెలిపారు. అలాగే తాను డబ్బు కోసం సినిమాలు చేయడం లేదని.. తనకు మంచి బ్యాక్‌గ్రౌండ్ ఉందని స్పష్టం చేశారు. ఒకవేళ చిత్రాలు చేయడం మానేసినా తన ఫ్యామిలీ తనను చూసుకోగలదని అన్నారు. కాబట్టి తనకు పారితోషికం కంటే నటన ముఖ్యమని.. డబ్బు అనేది అదనపు బోనస్ మాత్రమే అని తెలిపింది. ప్రస్తుతం తనకు ఇస్తున్న పారితోషికంతో తాను చాలా సంతోషంగా ఉన్నట్లు దుషారా విజయన్ స్పష్టం చేశారు.

## నేనేం పాపం చేశానని వరుస కష్టాలు చుట్టుముడుతున్నాయి..



మెగాస్టార్ చిరంజీవి చిన్నకూతురు శ్రీజ ఒకప్పుడు సెన్సేషన్ క్రియేట్ చేశారు. 2007లో శిరీష్ భరద్వాజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఓ కూతురు పుట్టాక మనస్పర్థలు రావడంతో విడాకులు తీసుకుని విడిపోయారు. 2016లో మళ్లీ నటుడు కల్యాణ్ దేవ్‌ను రెండో పెళ్లి చేసుకోగా.. మరోసారి కూతురు జన్మించింది. కానీ వీరి కాపురం సవ్యంగా సాగలేదు. 2022లో విడాకులు తీసుకుని విడిపోయారు. విడాకులతో నిత్యం వార్తల్లో నిలిచిన శ్రీజ.. మొత్తానికి అన్నింటికీ దూరం అయి ప్రస్తుతం తన పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నారు. ఇన్నాళ్లకు మళ్లీ తాను అనుభవిస్తున్న బాధను బయటపెడుతూ ఓ ఎమోషనల్ వీడియోను షేర్ చేసి వార్తల్లో నిలిచారు. మొత్తానికి తను బాధల నుంచి బయటకు ఎలా వచ్చిందో వివరిస్తూ.. అసలు నాకే ఎందుకిలా జరుగుతోందని, నేనేం పాపం చేశానని ఇంత క్షోభ అనుభవిస్తున్నానని చాలా కాలం నాలో నేను బాధపడ్డానని ఆమె తెలిపారు. ఒకదాని తర్వాత ఒకటి కష్టాలు చుట్టుముడుతున్నప్పుడు ఎంతో మదనపడ్డానని, కానీ రాను రాను ఆ బాధ నుంచి నెమ్మదిగా బయటకు వచ్చానని చెప్పారు.

మన జీవితం ఎందుకు ఇలా ఉంది అని బాధపడటానికి బదులుగా, ఆ పరిస్థితిని మార్చుకోవడానికి మనమేం చేయగలమనే విషయాన్ని తెలుసుకోవడమే అసలైన మార్పు అని శ్రీజ వివరించారు. తనలో వచ్చిన మార్పు గురించి చెబుతూ.. సెల్ఫ్ మాస్టరీ ప్రాజెక్ట్ వల్ల తన ఆలోచనల్లో మంచి క్లారిటీ వచ్చిందని, జీవితం ఎంతో ప్రశాంతంగా మారిందని పేర్కొన్నారు. అసలు తనేంటో తనకు తెలిసిందని చెప్పారు. ఒకప్పుడు తన లైఫ్‌లో జరిగిన తప్పులే తన గుర్తింపును నిర్ధారిస్తాయని అనుకున్నానని, కానీ అది ఎంతమాత్రం నిజం కాదని తెలుసుకున్నానని వివరించారు. బాధ అనేది తనలో ఒక భాగం మాత్రమేనని, కానీ అదే జీవితం కాదని ఆ తర్వాత అర్థమైందని చెప్పుకొచ్చారు. మనిషిలో ఇంకా ఎన్నో లేయర్స్ ఉంటాయని, వాటిని ఒక్కొక్కటిగా తెలుసుకోవడం ఎంతో బాగుందని శ్రీజ అభిప్రాయపడ్డారు. ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడిన ఆమె ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. నిజంగా చాలా గ్రేట్ అని, ఎంతో మందికి ఇదొక మంచి ఇన్స్పిరేషన్ సూపర్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

## ఆ తమిళ బ్లాక్‌బస్టర్ సినిమా లైఫ్‌టైమ్ కలెక్షన్లను క్రాస్ చేసిన 'కరుప్పు'



సూర్య హీరోగా తెరకెక్కిన 'కరుప్పు' చిత్రం ఇప్పటికే భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ చిత్రంలో త్రిష హీరోయిన్‌గా నటించగా, ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించారు. చాలా కాలంగా సరైన విజయాల కోసం ఎదురుచూస్తున్న సూర్యకు ఈ సినిమా కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చిందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, 'కరుప్పు' సినిమా ఓ తమిళ బ్లాక్‌బస్టర్ లైఫ్‌టైమ్ కలెక్షన్లను దాటేసినట్లు తెలుస్తోంది. కొంతకాలం క్రితం శివ కార్తికేయన్ హీరోగా నటించిన 'అమరన్' చిత్రం భారీ విజయాన్ని అందుకుని అద్భుతమైన వసూళ్లు సాధించింది.

అయితే ప్రస్తుతం 'కరుప్పు' సినిమా ఆ మూవీ లైఫ్‌టైమ్ కలెక్షన్లను అధిగమించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇంకా ఈ చిత్రం మంచి వసూళ్లను రాబడుతూనే ఉందని సమాచారం. ఇదిలా ఉంటే, ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీ కూడా ఖరారైంది. ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో జూన్ 12వ తేదీ నుంచి ఈ సినిమాను స్ట్రీమింగ్ చేయనున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది. ఇక తెలుగులో ఈ సినిమా 'వీరభద్రుడు' అనే టైటిల్‌తో విడుదలై, టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద కూడా మంచి విజయాన్ని అందుకుంది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at MR Publications, A-20, Vambay Colony, Upparpally, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500048. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy. Hyderabad, Telangana 501203. Editor: KPRAVEEN KUMAR. Phone number 9177920459, email id: prajakshetram1@gmail.com, https://prajakshetram.com PRGI NO. TGTEL/25/A2394